విశాఖ బీచ్‌లో ఉరుముల ఘర్జన

'మిలాన్'లో కూలిన కెరటాలు -అదిరిన రీడ్రెసల్ విన్యాసాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: విశాఖ బీచ్‌లో మంగళవారం సాయంత్రం ఉరుముల ఘర్జన వినిపించింది. కెరటాలు కూలాయా అనిపిం చింది. తూర్పు నావికాదళం ఆధ్వర్యంలో నిర్వహించిన రీడ్రెసెల్ విన్యాసం కిక్కిరిసిన జనం మధ్య అద్భుంతా కనిపించింది. మొత్తంగా 'మిలాన్-2024' తొలి దశ కార్యక్రమాలు చూపరుల్ని కట్టిపడేశాయి. 54దేశాలకు పైగామిగతా 2లో

ముసలోడు ఎవరో

జగన్ ప్రతి మీటింగులో చంద్రబాబును ముసలోడు అంటున్నారన్న లోకేశ్

ఈరోజు తేలిపోవాలి

తండ్రి వయసున్న చంద్రబాబును ముసలోడు అంటున్నారని ఫైర్

ఇద్దరూ కలిసి తిరుపతి కొండ ఎక్కాలన్న లోకేశ్

ఎవరు కుర్రాడో, ఎవరు ముసలోడో తేలిపోతుందని వ్యాఖ్యలు

ఏ కొండో నిర్ణయించు... చంద్రబాబు, జగన్ పోటీ పడితే ఎవరొస్తారో తేల్చుదాం రా!

వి. మాడుగుల:విశాఖజిల్లాను గంజాయి జిల్లాగా మార్చేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. మంగళవారం మాడుగుల ఘాట్ రోడ్డు వద్ద శంఖారావం బహిరంగ సభ జరిగింది. ఈ సభలో లోకేష్ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో అనేక పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించారని, నెలకు రెండు సార్లు ఆయన విశాఖకు వచ్చేవారన్నారు. నేడు రోజుకో మర్డర్, కిడ్నాప్, భూకబ్జాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. వైసీపీ సొంత ఎంపీ కొడుకు, భార్యనే కిడ్నాప్ చేశారంటే సామాన్యుల పరిస్థితి ఏమిటో ఆలోచించాలన్నారు. వైసిపి భూకబ్జాలకు సహకరించలేదని తహశీల్దార్ రమణయ్యను కొట్టి చంపారన్నారు. తన తండ్రి వయసున్న వ్యక్తిని ముసలోడు, ముసలోడు అంటున్నారు. ఈ రోజుతో ముసలోడు ఎవరో తేలిపోవాలన్నారు. జగన్ బస్సు దిగాలంటే స్టూల్ వేయాలి, కొబ్బరికాయ కొట్టాలంటే ఇద్దరు ఆ రాయి ఎత్తాలి, అప్పుడు నడుం దించకుండా కొబ్బరికాయ కొడతాడని ఎద్దేవా చేశారు. బైక్ నడపాలంటే ఇటు నలుగురు, అటు నలుగురు పట్టుకోవాలని, ఏకంగా గత ఐదేళ్లుగా ఒక్క గంట కూడా సమీక్ష చేయలేదన్నారు. ఆరుమిగతా 2లో

ఉప రాష్ట్రపతి పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన జేసీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: మిలాన్ 2024 కార్యక్రమాల్లో పాల్గొనేందుకు భారత ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్కర్ గురువారం విశాఖపట్నం విచ్చేస్తున్న నేపథ్యంలో సంబంధిత పర్యటన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జాయింట్ పోలీస్ కమిషనర్ డా. ఫక్కిరప్ప, ఐ.ఎన్.ఎస్ డేగా ఇంఛార్జి ఉదయ్ అగర్వాల్ తదితర నేవీ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. పర్యటనలో భాగంగా ఐ.ఎన్.ఎస్ డేగా ఎయిర్ బేస్, నౌకాదళ ప్రధాన కేంద్రం తదితర ప్రాంతాలను సందర్శించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు.కార్యక్రమంలో ఏసీపీ నరసింహ మూర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: పెందుర్తి మండలం చినముషిడివాడ శారదా పీఠంలోని రాజ శ్యామల అమ్మవారి దర్శనానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి బుధవారం విశాఖపట్టణం విచ్చేస్తున్న నేపథ్యంలో సంబంధిత పర్యటన ఏర్పాట్లను పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజ్,లజాయింట్ పోలీస్ కమిషనర్ డా. ఫక్కిరప్ప, జీవిఎంసి కమిషనర్ సీఎం. సాయికాంత్ వర్మ, ఆర్.డి.ఓ. హుస్సేన్ సాహెబ్ మంగళవారం పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులకు తగు సూచనలు చేస్తూ, పర్యటన కార్యక్రమం విజయవంతం అయ్యేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీపీ నరసింహ మూర్తి, జీవిఎంసి అడిషనల్ కమిషనర్, ఆర్ అండ్ బి, ఏపీఈపిడిసిఎల్, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణమస్తు, షాదీ తోఫా ద్వారా

రూ.1.93 కోట్ల సాయం

వధువు తల్లితండ్రులకు ఆర్థిక చేయూత : జేసీ కె.మయూర్ అశోక్

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: వై.ఎస్.ఆర్. కళ్యాణ మస్తు, షాదీ తోఫా ద్వారా వధువు తల్లి దండ్రులకు ఆర్థిక చే యూత చేకూరుతుందని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. ఈ పథకం వల్ల జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులు, భవన కార్మికుల కుటుంబాల్లోని ఆడ పిల్లలకురూ.1.93 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని వివరిం చారు. బాల్య వివాహాలను మిగతా 2లో

పారిశుద్ధ్యం, సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తిచేయండి

జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ నగర పర్యటన సందర్భంగా పారిశుధ్యం, సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విశాఖ నగరానికి విచ్చేయుచున్న సందర్భంగా మిగతా 2లో

అనకాపల్లిలో లోకేష్ సభ పెట్టే దమ్ము, ధైర్యం లేకనే నాగులాపల్లిలో..

అభివృద్ధి చూసి ఓర్వలేక ఆరోపణలు

విస్సన్నపేట భూములు రైతులవి... ప్రభుత్వానివి కాదు

ఒక్క సెంటు ఆక్రమణ రుజువు చేయాలని టీడీపి, జనసేనలకు మీడియా ముందు ఓపెన్ ఛాలెంజ్

నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్

అనకాపల్లి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్: అనకాపల్లిలో మంత్రి అమర్నాథ్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే టీడీపి, జనసేన పార్టీలు నిరాధరం అయిన ఆరోపణలు చేస్తున్నారని అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ మిగతా 2లో

నెల్లిమర్ల నియోజకవర్గం.. బిసిల అడ్డా..

-బీసీలకు టిక్కెట్ ఇస్తేనే గెలుపుకు దారులు

-జనసేన లో ఉన్న బీసీలను అనగతొక్కు తున్న లోకం మాధవి..? -లోకం మాధవిపై ఫైర్ అవుతున్న బీసీలు

గొర్లె సూరిబాబు

విజయనగరం బ్యూరో ఫిబ్రవరి 20(మేజర్ న్యూస్):

నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ లోపంతో కొట్టి మిట్టాడుతోంది.నెల్లిమర్ల నియోజకవర్గంలో నెల్లిమర్ల, డెంకాడ పూసపాటి రేగ, భోగాపురం మండలాలు ఉన్నాయి.జనసేన పార్టీ నాలుగు మండలాల్లో నామ మాత్రంగా ఉంది.ఉన్న కొద్దీ మందిని కూడా నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయ కర్త లోకం మాధవిసమన్వయం చేయలేకపోతున్నారనే విమర్శలు ఆయా జన సైనికుల నుంచే వినబడుతున్నాయి.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాలుగు మండలాలకు నలుగురు పార్టీ అధ్యక్షులను నియమించారు.ఆయా మండలాల్లో నిర్వహించే సమావేశాలకు, జనసేన పార్టీలో చేరికలు సమయంలో కనీస సమాచారం ఇవ్వడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.నెల్లిమర్ల నియోజకవర్గంలో లోకం మాధవి ఏక పక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయా మండలాల జనసైనికులు విమర్శలు గుప్పిస్తున్నారు.తెలుగుదేశం పార్టీ జనసేన పొత్తులో భాగంగా టిక్కెట్ లభిస్తే గెలిచేద్దామనే అత్యాశ తప్ప ఆమెలో మరొకటి లేదని నెల్లిమర్ల నియోజకర్గానికి చెందిన కొంతమంది జనసైనికులు విమర్శలు చేస్తున్నారు.డబ్బులతో ఏదైనా చేయవచ్చనే లోకం మాధవి ఆలోచనతో ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఆమె సొంతం మండలం భోగాపురం జెడ్. పి. టీ. సీ. గా జనసేన పార్టీ నుంచి ఒక వ్యక్తి నామినేషన్ వేస్తే ప్రత్యర్థి పార్టీలు బెదిరిస్తే నియోజకవర్గ ఇంచార్జి గా లోకం మాధవి పట్టించుకోలేదని జనసేన నాయకులు అంటున్నారు.ఈ విషయం లో అవ్యక్తి అధిష్టానం కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కొద్ది నెలల కిందట జరిగిన పూసపా రేగ మండలం కోప్పే ర్ల గ్రామంలో జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి జన సైనికులు నామినేషన్ వేస్తే నియోజకవర్గ ఇంచార్జి గా కనీసం పట్టించుకోలేదని విమర్శలు వినిపించాయి..జనసేన పార్టీ ఏర్పడిన సమయంలో మిగతా 2లో

వాలంటీర్లు సేవలు వెలకట్టలేనివి

- మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట/ సారవకోట ఫిబ్రవరి 20,మేజర్ న్యూస్ : జగనన్న సంక్షేమానికి వాలంటీర్లే సారథులని, వారి నిరుపమాన సేవలు వెలకట్టలేనివని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస కొనియాడారు. మంగళవారం సారవకోట మండలం లో వలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో వాలంటీర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చేసిన సేవలను గుర్తిస్తున్నారని అందుకు ఉదాహరణే ఈ వాలంటీర్లకు వందనం కార్యక్రమమని, విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వాలంటీర్లకు సేవా వజ్ర సేవారత్న సేవా మిత్రా వంటి అవార్డులతో నగదు బహుమతి ఇచ్చి గౌరవిస్తున్నారని పేర్కొన్నారు. ఈసందర్భంగా సేవ రత్న మిగతా 2లో

లోకేష్‌కు పప్పు కుండ రిటర్న్ గిఫ్ట్ ఇచ్చిన మంత్రి అమర్‌నాథ్

లోకేష్ బ్యాక్ డోర్ పాలిటిషన్

సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న కలిగిన కుటుంబం నాది

చంద్రబాబు గురించి కుటుంబ సభ్యులంతా ఏమన్నారో లోకేష్ కి తెలుసా?

విశాఖపట్నం ఫిబ్రవరి 20 మేజర్‌న్యూస్:తన తప్పులు తాను తెలుసుకోకుండా, తన తండ్రి రాష్ట్రానికి చేసిన అన్యాయాన్ని గురించి చేసిన అన్యాయం గురించి ఆలోచించకుండా, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి సంబంధిం చిన వాస్తవాలు మిగతా 2లో

ఉత్తరాంధ్రలో ఊపేసిన శంఖారావం

10రోజులు, 31నియోజకవర్గాల్లో సాగిన లోకేష్ పర్యటన-కార్యకర్తలు, ప్రజలకు భరోసా నిచ్చిన యువనేత ప్రసంగాలు టీడీపీ- జనసేన కేడర్‌లో జోష్

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన తొలివిడత శంఖారావం యాత్ర ఉత్తరాంధ్ర పార్టీ కేడర్ లో నూతనోత్సాహాన్నినింపింది. ఈనెల 11వతేదీన ఇచ్ఛాపురం నుంచి ప్రారంభమైన యాత్ర... ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో 31 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 10 రోజులపాటు 1225 కి.మీ.లు నిర్విరామంగా సాగింది. ప్రతిరోజూ 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం సభల్లో పాల్గొన్న యువనేత... 19వతేదీన నాలుగు సభలకు హాజరయ్యారు. రాబోయే ఎన్నికలకు పార్టీ కేడర్ ను సంసిద్ధం చేయడంతోపాటు బాబు సూపర్ -6 కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై కేడర్ కు దిశానిర్దేశం చేస్తూ సాగిన శంఖారావం యాత్రలో జనసిన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. కేవలం పార్టీకేడర్ లో మనోస్థయిర్యం నింపేందుకు ఉద్దేశించిన చేపట్టిన సభలవద్దకు ప్రతిరోజూ వివిధవర్గాల ప్రజలు తరలివచ్చి రాక్షసపాలనలో తాము పడుతున్న అవస్థలపై పెద్దఎత్తున వినతిపత్రాలు సమర్పించారు. మరో రెండునెలలు ఓపికపడితే రాబోయే ప్రజాప్రభుత్వం అన్నివర్గాలకు న్యాయం చేస్తుందంటూ లోకేష్ భరోసా ఇచ్చారు. ఆయా నియోజకవర్గాల్లో అధికారపార్టీ శాసనసభ్యులు చేసిన అవినీతి, అక్రమాలపై ఆధారాలతో సహా తూర్పారబడుతూ యువనేత చేసిన ప్రసంగాలకు పెద్దఎత్తున స్పందన మిగతా 2లో

పేదల సొంతింటి కల నెరవేరిన వేళ

సమాజంలో ఆస్తి హక్కు పొందిన సంతోషంలో సీఎం జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటాం-1056 తిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేత-ఉపముఖ్యమంత్రి రాజన్న దొర

సాలూరు ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్.. రాష్ట్రంలో ఏ నిరుపేద ఇల్లు లేని దౌర్భాగ్య పరిస్థితి లో ఉండరాదని సమాజంలో ప్రత్యేకమైన గౌరవం స్థానం కలగాలంటే ప్రతి ఒక్కరూ సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని ఆ అవకాశం లేనివారికి ప్రభుత్వం మే సొంత ఖర్చులతో ఇళ్ళను నిర్మించి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని ఆక్రమంలోనే మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మున్సిపల్ పరిధిలోని గుమ్మిడాములో82.85 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 1056 గృహాలను లబ్ధిదారులకు అందజేసినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు పీడిక రాజన్న దొర స్పష్టం చేశారు. బృహత్తర కార్యక్రమానికి మిగతా 2లో

ముసలోడు ఎవరో ఈ రోజుతో తేలిపోవాలి: నారా లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

కాగానే ఇంటికి వెళ్లి పడుకుంటాడన్నారు. తిరుపతి కొండనో, రామతీర్థం కొండనో చంద్రబాబు మీరు కలిసి ఎక్కండి, మీరు ముందు వస్తారో, చంద్రబాబు వస్తారో తేలిపోతుంన్నారు. అప్పుడు ఎవరు కుర్రాడు, ఎవరు ముసలోడో తేలిపోతుందన్నారు. జగన్ కు బాగా ఇష్టమైన బూతులు విని ప్రతిరోజూ పడుకుంటాడరన్నారు. చంద్రబాబును, పవన్‌ను, తనను బూతులు తిట్టాలని కలెక్టర్లకు, నాయకులకు చెబుతున్నారన్నారు. బూతులు తిట్టకపోతే నాయకులకు టికెట్లు కట్, దీంతో తమకు విభేదాలు లేవని, తమకు ఆ సంస్కారం లేదని వారు బయటకు వెళ్లిపోతున్నారన్నారు. ఎన్నికలకు ముందు నవరత్నాలు అన్నారు. ఇప్పుడు బూతులకు రత్నాలు ఇస్తున్నారన్నారు. గత ఐదేళ్లుగా 32 వేల పాఠశాలల్లో ప్రారభించిన పనులు ఎక్కడివి అక్కడే ఉన్నాయన్నారు. మనం కట్టిన భవనాలకు రంగులేసి తాను కట్టినట్లుగా చెప్పుకుంటున్నారన్నారు. విద్యను పిల్లలకు దూరం చేస్తున్నారని చెప్పారు. 117 జీవోతో పాఠశాలలు విలీనం చేసి విద్య దూరం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో 12.6 శాతం ఉంటే ఏపీలో 16.3 శాతం డ్రాప్ అవుట్లు ఉన్నాయన్నారు. 2022-23లో లక్షా 93వేల మంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యలో చదువు ఆపేశారన్నారు. మేం వస్తే 117 జీవో రద్దు చేసి విద్యను ప్రతి గడపకు తీసుకెళ్తామన్నారు. ఆనాడు ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, ప్రహరీగోడలు డిజిటిల్ క్లాస్ రూంలు చంద్రబాబు నిర్మించారని, అన్న ఎన్టీఆర్, చంద్రబాబు కలిసి లక్షా 75వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారని చెప్పారు. జగన్ పదేపదే పేదలకు-ధనవంతులకు యుద్ధం అంటున్నారని, లక్ష కోట్లు అక్రమంగా సంపాదించినవాడు పేదవాడా? లక్ష రూపాయలు విలువైన చెప్పులు, వెయ్యి ఖరీదైన వాటర్ బాటిల్ తాగేవాడు పేదవాడే? జగన్ ది అతి ఖరీదైన వాచ్ వేసుకుని తిరిగే పేదవాడు అని ప్రశ్నించారు. జగన్ నిజం చెబితే తల వెయ్యి వక్కలు అవుతుంది. జరగబోయే ఎన్నికలు జగన్ అహంకారానికి, ప్రజల ఆత్మగౌరవానికి ధ్య యుద్ధం అన్నారు. పాదయాత్ర చేయకుండా జీవో 1 తీసుకువచ్చారని, ఇప్పుడు ఎర్రబుక్ పైనా కేసులు పెడుతున్నారన్నారు. నాది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం. నీది రాజారెడ్డి రాజ్యాంగమని విమర్శించారు. జగన్ అద్భుతమైన కటింగ్, ఫిట్టింగ్ మాస్టర్ ఆయనకు రెండు బటన్ లు ఉంటాయి. బల్ల పైన బులుగు బటన్ నొక్కి అకౌంట్ లో రూ.10 వేస్తాడు. అదే క్షణం ఎర్ర బటన్ తో వంద పోతాయన్నారు. కరెంట్ ఛార్జీలు 9 సార్లు, ఆర్టీసీ ఛార్జీలు 3 సార్లు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి బాదుడే బాదుడు. ఇంటిపన్ను పంచి, చెత్తపన్ను పెంచి, క్వార్టర్ బాటిల్ ధరలు పెంచి బాదుడే బాదుడని విమర్శించారు. ఇక జగన్ కటింగ్ మాస్టర్ కూడా అన్న క్యాంటీన్లు, పండుగ కానుకలు కట్, పెళ్లి కానుకలు కట్, విదేశీ విద్య కట్, ఫీజు రీయింబర్స్ మెంట్ కట్.. ఇలా చెప్పుకుంటూ పోతే భారతదేశంలోనే 100 సంక్షేమ కార్యక్రమాలు కట్ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అన్నారు. ఈ మధ్య వాలంటీర్ వచ్చి అబద్దాలు చెబుతున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేస్తారని అబద్దాలు చెబుతున్నారని, దేశానికి సంక్షేమం పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్ అన్నారు. ఆనాడు రూ.2కే కేజీ బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రూ.50కే హార్స్ పవర్ మోటార్ అందించారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని, డ్వాక్రా సంఘాలు ఏర్పాటుచేశారని చెప్పారు. పెళ్లి కానుకలు, పండుగ కానుకలు, చంద్రన్న బీమా, పసుపు కుంకుమ, అన్న క్యాంటీన్, అన్నదాత సుఖీభవ వంటి 100 సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.ప్రజలు పడుతున్న కష్టాలు చూసి బాబు, పవన్ కలిసి కూర్చొని అద్భుతమైన సూపర్ 6 హామీలను ప్రకటించారన్నారు. మొదట హామీ ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు, అప్పటివరకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. స్కూల్ కు వెళ్లే ప్రతి విద్యార్థి అకౌంట్‌లో రూ.15వేలు, ఒక్కరుంటే రూ.15వేలు, ఇద్దరుంటే రూ.30వేలు, ముగ్గురుంటే ఏడాదికి రూ.45 వేలు వేస్తామన్నారు. ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తామన్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇవ్వబోతోందన్నారు. 18 నుంచి 59 సంవత్సరాలు వయసున్న మహిళలకు ప్రతి నెల రూ.1500 ఇస్తామన్నారు. సంవత్సరానికి రూ.18వేలు, ఐదు సంవత్సరాలకు రూ.90 వేలు మన ప్రభుత్వం ఇవ్వబోతోందన్నారు. ఆరో హామీ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ చేసే హక్కు కూడా కల్పించబోతున్నామన్నారు. అసలు ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్, మూడు రాజధానులు పేరుతో మన జీవితాలతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. ఒక్క పరిశ్రమ, ఉద్యోగం తీసుకురాలేదన్నారు. ఆనాడు విశాఖ ఉక్కు-ఆంధ్రల హక్కు అని పోరాడారు, ఇప్పుడు ఏకంగా విశాఖ ఉక్కును ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రైవేటీకరణ జరగకుండా చేసే బాధ్యత మాదన్నారు. విశాఖ జిల్లాకు జగన్ తన పాదయాత్రలో 50 హామీలు ఇచ్చారని, విశాఖ రైల్వే జోన్ పూర్తిచేస్తామని చెప్పి అదీ చేయలేదన్నారు. విశాఖ మెట్రో ప్రాజెక్టు పూర్తిచేయలేదన్నారు. మూత పడిన షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామన్నామని, అదీ చేయలేదన్నారు. 8 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామన్నారు. ఒక్క ఎకరాకు కూడా ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. విశాఖ జిల్లాకు పెద్దఎత్తున పరిశ్రమలు, ఐటీ కంపెనీలు తీసుకువస్తామన్నారు. పక్కనున్న కోడిగుడ్డు మంత్రి దెబ్బకు ఆ పరిశ్రమలు కూడా పారిపోతున్నాయన్నారు. ప్రపంచంలోనే ఆంధ్ర రాష్ట్రం పరువు తీసినందుకు నిన్న కోడిగుడ్డు మంత్రికి కోడిగుడ్డు బహుమతిగా పంపించామన్నారు. టీడీపీ హయాంలో వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించి మాడుగుల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. తాను పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్నప్పుడు 202 కి.మీ సీసీ రోడ్లు వేశామని, బీటీ రోడ్లు, సాగు, తాగునీటి ప్రాజెక్టులు నిర్మించామన్నారు. పంచాయతీ, అంగన్ వాడీ భవనాలు పెద్దఎత్తున నిర్మించామన్నారు. చిన్న పరిశ్రమలను కూడా తీసుకువచ్చామని తెలిపారు. 2024లో టీడీపీ-జనసేన బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తిచేస్తామన్నారు. తాల్చేరు-ఉరకగడ్డ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని తెలిపారు. డిగ్రీ కళాశాల కోసం శాశ్వత భవనాలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పివిజి.కుమార్, నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు, ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, నియోజకవర్గ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ, టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాలంటీర్లు సేవలు వెలకట్టలేనివి

(మొదటి పేజీ తరువాయి)

సేవా వజ్ర సేవా మిత్ర అవార్డులకు ఎంపికైన వాలంటీర్లకు ప్రశంస పత్రాలు దుస్సాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకట్రావు, డి ఎల్ డి ఏ అధ్యక్షులు నక్క తులసీదాస్, వైస్ ఎంపీపీ గురుపురం రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగు కొండయ్య, సర్పంచులు ఎంపీటీసీలు బాడన కృష్ణారావు, పల్లి కృష్ణయ్య, రావాడ శ్రీనివాసరావు, తంగి రమణ , చంచల సింహాచలం, జన్ని అనిరుద్దుడు, కొండాల బాబురావు, అరయాపల్లి రాము, రావాడ భాస్కరరావు, పోన్నాన హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ బీచ్‌లో ఉరుముల ఘర్జన

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొంటున్న ఈ మిలాన్ కార్యక్రమంలో భాగంగా తీర ప్రాంతాల యుద్ధ నౌకలు, శతృదేశాల్ని తుదముట్టించే సత్తా ఉన్న విమానాలు కనిపించాయి. నేవీ పాటవాలు అద్భుతమనిపించాయి. కమాండర్లు తమ శక్తిని ప్రదర్శించారు. జెట్ ఇంజిన్‌తో కూడిన వైమానికి ప్రదర్శనకు ఆకాశం చిల్లు పడిరదా అనిపించింది. హ్యాక్ జెట్స్, ఏరియల్ కాంబాట్‌లో పరుగులు తీశాయి.

కళ్లు మిరుమిట్లు గొలిపేలా..

సైన్యం కళ్లముందే దండెత్తితో ఎలా ఉంటుందో నేవీ సిబ్బంది రిహార్సల్స్ చూపించాయి. కమాండర్ శ్యామ్ సాగర్, ఆశిష్ కౌర్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేతక్ హెలీకాప్టర్‌ల దండయాత్ర సభూతో నభవిష్యతి అనిపించాయి. ప్రపంచంలోని వివిధ దేశాల త్రిశక్తి ఇక్కడే ఉందా అనిపించింది. ఆధునిక సాంకేతికతతో కూడిన సాయుధ దళాల పరాక్రమ ఆహో అనిపించింది. మన దేశం..మన సత్తా అంటూ నేవీ తన ప్రతిభను మన కళ్లముందుంచింది. ఏటా నిర్వహించేవే అయినా రెండేళ్ల తర్వాత విశాఖ కేంద్రంగా మళ్లీ మిలాన్ మెరుపులు మెరిశాయి. నగర పోలీస్ శాఖ సహకారంతో నిర్వహించిన ప్రదర్శనలు చూసిన నేవీ కుటుంబాలూ నివ్వెరపోయాయి. విశాఖ జనం పులికించిపోయారు. ఏరియల్ సీడిరగ్ చేసిన హెలీకాప్టర్లతో పాటు హుడ్ హుడ్ తుపాను సమయంలో ఎంతోమంది ప్రాణాలు కాపాడిన చేతక్ హెలికాప్టర్లు తమ బలాన్ని ప్రదర్శించాయి. యూహెచ్3హెచ్‌ల్లో మెరైన్ కమాండోలు సముద్రంలోకి దిగడం, శతృవుల్ని తుదముట్టించడం వంటివి చూస్తే ఒళ్లు జలదరించకమానదు. బాంబుల్ని నిర్వీర్యం చేయడం చూస్తుంటే భారత్ సైనిక సత్తా ఎంత గొప్పో తెలుస్తుంది.

రివ్వురివ్వున పారాచూట్లు

ఆకాశంలో కనిపించే పారాచూట్లలో నేవీ సిబ్బందికి కిందకు దిగి భరతమాతకు నమస్కరించడం, మువ్వన్నెల జెండా రెపరెపల్ని చూపించడం చూస్తుంటే కళ్లు జిగేల్‌మనక తప్పదు. మార్కోలు కిందకు దిగి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తూర్పునావికాదళ చీఫ్ ప్రదాన్‌కు, నగర పోలీస్ కమిషనర్ సమక్షంలో మెమోంటో అందజేయడం అద్భుతం. మిడ్%--%29కే విమానాల మెరుపులు అన్నీ ఇన్నీ కావు. హాక్ యుద్ధ విమానాలు గాల్లో చేస్తే విన్యాసాలు మతిపోగొట్టాయి. ఆత్మ నిర్భర్ భారత్‌తో భాగంగా భరత్ స్వశక్తితో తయారైన తేజస్ ఫైటర్లు%--%బహుముఖ విమానాలుగానే చెప్పొచ్చు. నేవీ చిల్డ్రన్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన బట్టర్ ఫ్లై డ్యాన్సులు వండర్‌ఫుల్ అనిపించాయి. సీ క్యాడెట్ కోర్‌కు చెందిన 58మంది విద్యార్థులు వలయాల్లా ఏర్పడి రంగులే సృష్టించారు. నీలినీలి తరంగాల మధ్య అన్నట్టు కదిలే నౌకలు సంద్రంలో తేలా ఆడాయి. గాలం వేయడం చూపించేలా..ఓడల్లో సిబ్బంది సేద తీరేందుకు చేసే నృత్యం అబ్బురమనిపించింది. ఇండియన్ నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఎన్‌సీసీ, వెటరన్, ఏపీ పోలీస్‌కు చెందిన బ్యాండ్ బాజాలే మోగించాయి. వివిధ దేశాలకు చెందిన వారంతా తమ సంస్కృతి, సంప్రదాయాల్ని విశాఖ తీరంలో ఆహార్యం చేశాయి. మొత్తమ్మీద మంగళవారం నాటి మిలాన్ జిగేల్‌మనిపించింది.

కళ్యాణమస్తు, షాదీ తోఫా ద్వారా రూ.1.93 కోట్ల సాయం

(మొదటి పేజీ తరువాయి)

నివారించడం, పిల్లల చదువులను ప్రోత్సహించడం, పేద కుటుంబాలకు చెందిన వధువు తల్లిదండ్రులను ఆర్థికంగా ఆదుకోవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు.వై.ఎస్.ఆర్ కళ్యాణ మస్తు, వై.ఎస్.ఆర్. షాదీ తోఫా 5వ విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో మంగళవారం ప్రారంభించి, బటన్ నొక్కి తల్లుల ఖాతాల్లో జమచేశారు.కార్యక్రమంలో కలెక్టర్ వీసీ హాలు నుంచి వర్చువల్ విధానంలో లబ్ధిదారులు, ఇతర అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ భాగస్వామ్యమయ్యారు.వీడియో సమావేశం అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ - డిసెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న 291 మంది లబ్ధిదారులకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా ద్వారా రూ.1 కోటి 92 లక్షల 80 వేలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో 54 బిసి-ఎ జంటలకు రూ.28.25 లక్షలు, 36 బిసి-బి జంటలకు రూ.19.50 లక్షలు,130 బిసి-డి జంటలకు రూ.68.25 లక్షలు,15 బిసి-ఇ జంటలకు రూ.15.40 లక్షలు, 46 ఎస్.సి జంటలకు రూ.49.40 లక్షలు, 3 ఎస్.టి జంటలకు రూ.3.60 లక్షలు, ఒక భవన నిర్మాణ కార్మికుల జంటకు 40 వేలు, 5 దివ్యాంగ జంటలకు రూ.7.50 లక్షలు,ఒక మైనారిటీ జంటకు 0.50 లక్షలు మంజూరయ్యాయని వివరించారు.

ప్రభుత్వ ఆర్థిక సాయంతో తమ కుటుంబాలకి లబ్ది చేకూరింది : లబ్ధిదారుల మనోగతం

1. తాటిచెట్లపాలెంకి చెందిన పామల ఉమా మహేశ్వరి వై.ఎస్.యస్.ఆర్. కళ్యాణమస్తు ద్వారా రూ.1.20 లక్షల ఆర్థిక సాయం అందనుండడం పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తంచేశారు. తమది 36వ వార్డు అని, ఆ వార్డులో ప్రతి ఒక్కరికీ ఏదో ఒక పథకం క్రింద లబ్ది కలుగుతుందని అన్నారు. ఇందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో వై.యస్.ఆర్ కళ్యాణమస్తు,షాదీ తోఫా మంచి కార్యక్రమాలని కొనియాడారు. నాలుగు మాసాల క్రితమే తనకు వివాహం అయిందని, సచివాలయ సిబ్బంది ద్వారా ఈ పథకం గురించి తెలుసుకొని దరఖాస్తు చేసుకుంటే వై.ఎస్.ఆర్.కళ్యాణమస్తు మంజూరైనట్లు తెలిపారు. తమది చాలా పేద కుటుంబమని, ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సాయంతో తమ కుటుంబానికి ఎంతో మేలు జరిగిందని వివరించారు.2. విశాఖ రూరల్ మండలం మారికవలసకు చెందిన మరో లబ్ధిదారు పడాల కుమారి, తనకు కళ్యాణ మస్తు కింద రూ.1.20 లక్షల ఆర్థిక సాయం మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తమది నిరుపేద కుటుంబమని, ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయాన్ని వృధా చేయకుండా ఉపయోగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర నగరాలు సంక్షేమాభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ పి. సుజాత, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె. రామారావు, డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.ఎస్.శోభారాణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కె. శ్రీదేవి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎస్. జ్యోతిమాధవి, ఇతర అధికారులు, వధూవరులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల నియోజకవర్గం.. బిసిల అడ్డా..

(మొదటి పేజీ తరువాయి)

తుమ్మి లక్ష్మి రాజ్ పార్టీలో చేరారు.ఆమెను జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ గా నియమితులయ్యారు.ఆమెను కూడా లోకం మాధవి కనీసం ప్పగించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు డెంకాడ జెడ్.పి.టి.సి.గా లక్ష్మిరాజ్ నామినేషన్ వేయడంతో పాటు కొంత మందితో ఎం.పి.టి.సి.లుగా సర్పంచ్ లుగా పోటీ చేయించారు.నెల్లిమర్ల నియోజకవర్గం బీసీలకు పట్టుకొమ్మ లాంటిది. బీసీల్లో తూర్పు కాపులు ఎక్కువ గా ఉండే నియోజక వర్గం.నెల్లిమర్ల నియోజకవర్గంలో తూర్పు కాపులు, యాదవులు, యాతలు, మత్స్యకారులతో పాటు వివిధ బీసీ కులాలు అధికంగా ఉన్నాయి.నెల్లిమర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా పోటీ చేయాలంటే అన్నీ పార్టీలు మొదటి ప్రాధాన్యత గా బీసీ లకు కేటాయిస్తారు.అటువంటి నియోజకవర్గంలో జనసేన లో ఉండే బీసీలను అనగతొక్కు తున్నారనే విమర్శలు లోకం మాధవి పై వినిపిస్తున్నాయి.జనసేన లో ఉన్న బీసీ లను కలుపుకుని వెళ్తే ఆమె కు రాజకీయంగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని పలువురు అంటున్నారు.

వైసీపీతోలోపాయిరికా ఒప్పందం..?

నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన ఇంచార్జి లోకం మాధవి వైసిపితో లోపాయిరికా ఒప్పందాలు కుదుర్చికున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.నెల్లిమర్ల నియోజకవర్గంలో తూర్పు కాపు ఓటర్లు అధికంగా ఉండే నియోజకవర్గం.తెలుగుదేశం పార్టీ జనసేన పొత్తు లో భాగంగా తెలుగుదేశం పార్టీ కి చెందిన నియోజకవర్గ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి.అటువంటి వ్యక్తికి టిక్కెట్ కేటాయిస్తే వైసీపీకి గట్టి పోటీ ఎదుర్కొనే అవకాశం ఉంది.తెలుగుదేశం , జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన లోకం మాధవి కి టిక్కెట్ కేటాయిస్తే వైసిపి ఈజి గా గెలువవచ్చే నే భావనలో ఉంది.అయితే వైసీపీకి చెందిన నాయకుల చేతనే నెల్లిమర్ల టిక్కెట్ జనసేన కు కేటాయిస్తారనే ప్రచారాన్ని సైతం లోకం మాధవి చేయిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.నెల్లిమర్ల నియోజకవర్గం ను తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి గా బీసీ లకు కేటాయిస్తేనే గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి

లోకేష్‌కు పప్పు కుండ రిటర్న్ గిఫ్ట్ ఇచ్చిన మంత్రి అమర్‌నాథ్

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకోకుండా తనపైన, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కుటుంబంపైన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకేష్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. సోమవారం అనకాపల్లి లో జరిగిన టిడిపి శంఖారావం సభలో లోకేష్, మంత్రి అమర్నాథ్కు కోడిగుడ్డు గిప్టుగా ఇస్తున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై తీవ్రంగా స్పందించిన మంత్రి అమర్నాథ్ లోకేష్ కు మట్టికుండలో ముద్ద పప్పు వండి లోకేష్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు. దీనిని లోకేష్ కి పంపిస్తామని ఆయన వచ్చిన ఆయన వచ్చి తీసుకున్నా అభ్యంతరం లేదని మంత్రి చెప్పుకొచ్చారు. స్థానిక సర్యూట్ హౌస్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లోకేష్ కోసం సిద్ధం చేసిన ముద్దపప్పు కుండను మంత్రి అమర్నాథ్ ప్రదర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా గిఫ్ట్ ఇస్తే రిటర్న్ గిఫ్ట్ ఇవ్వటం ఉత్తరాంధ్ర ప్రజల సంప్రదాయమని, మింది గ్రామంలోని కుమ్మరులు మట్టికుండలో లోకేష్ కు ఇష్టమైన ముద్దపప్పును తయారుచేసి ఆయనకు పంపిస్తున్నామని చెప్పారు. ఉత్తరాంధ్రను ఏమాత్రం అభివృద్ధి చేయకుండా వదిలేసిన ఈ తండ్రి కొడుకులు సిగ్గు..లజ్జ లేకుండా ఈ ప్రాంతానికి వచ్చి తమపై విమర్శలు చేయటం విడ్డూరంగా ఉందని, వారికి సిగ్గు వచ్చేందుకే ఈ పప్పులో ఉప్పు, కారం కలిపామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. తాను ఈ రాష్ట్రం పరువు తీశానని, మంత్రిగా ఏమీ సాధించలేదంటూ లోకేష్ చేసిన వ్యాఖ్యలను అమర్నాథ్ తీవ్రంగా తిప్పి కొట్టారు. లోకేష్ వాళ్ళ నాన్న చంద్రబాబు తమ కింద ఉన్న మచ్చలు చూసుకోకుండా తమను తమ పార్టీని విమర్శిస్తున్నారని, తను లోకేష్ లా బ్యాక్ డోర్ పొలిటిషన్ ను కాదని, ఆయన మంత్రి అయ్యాక ఎమ్మెల్సీ అయ్యాడని, ఆ తర్వాత ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయాడని తాను ఎమ్మెల్యే అయ్యాక మంత్రిని అయ్యానని, తనకు, లోకేష్ కు పోలిక ఏంటని అమర్నాథ్ ప్రశ్నించారు. 45 సంవత్సరాల రాజకీయ చరిత్ర మా కుటుంబానికి ఉంది. నా తాత, తండ్రి దగ్గర నుంచి నా కుటుంబమంతా మింది గ్రామంలోనే మా తాత కట్టిన ఇంట్లోనే ఉంటోందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. లోకేష్ ఎక్కడ పుట్టాడు? వాళ్ళ నాన్న ఎక్కడ పుట్టాడు? ప్రస్తుతం ఆయన ఉంటున్నది ఎక్కడ? చంద్రబాబు నాయుడు సంపాదించిన అక్రమార్జనతో నిర్మించిన ప్యాలెస్ లో లోకేష్ ఉంటున్నాడు. మీరు చేసిన అవినీతి, అక్రమాలు, అన్యాయాలను గురించి మర్చిపోయి మాపై విమర్శలు చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. అనకాపల్లిలో జరిగే అభివృద్ధి గురించి మాట్లాడకుండా, 420 గాళ్లను, గంజాయి దాన్లను, వైజాగ్ వీరప్పన్ లను పక్కన కూర్చోబెట్టుకుని మాట్లాడకుండా, జరిగిన అభివృద్ధి గురించి తెలుసుకోవాలని సూచించారు. అనకాపల్లి ని జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేసింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. ఈ విషయం లోకేష్ పక్కన కూర్చున్న బంట్రోతులకు తెలియదా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. నీ తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నీ పక్కన కూర్చున్న ఒక వ్యక్తిపై 420 కేసు పెట్టిన విషయం నీకు తెలుసా? అని లొకేషన్ అమర్నాథ్ ప్రశ్నించారు.ఇక తాను అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నానని, విస్సన్నపేట భూములను ఆక్రమించుకున్నానని లోకేష్ చేసిన వ్యాఖ్యలను మంత్రి అమర్నాథ్ తీవ్రంగా ఖండించారు. విస్సన్నపేటలో ఒక్క సెంటు భూమైన నా పేరున ఉంటే రాజకీయాలను వదులుకుంటారని అమర్నాథ్ సవాల్ విసిరారు. విస్సన్నపేట భూముల విషయంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందంటూ పవన్ కళ్యాణ్ వెళ్లి రోజంతా అక్కడే ఉండి ఏం సాధించారని అమర్నాథ్ ప్రశ్నించారు.14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఏనాడైనా ఉత్తరాంధ్ర ప్రాంతంలో పోర్టు నిర్మించాలని భావించారా? తాను మంత్రిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా మూలపేట పోర్టుకు శంకుస్థాపన విషయం ఈ పప్పు ముద్దకి తెలియకపోవడం దురదృష్టకరం అని అమర్నాథ్ హెచ్చరించారు. ఉద్దానంలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, ఎకహెూమా ట్రైర్ల కంపెనీ, గ్రీన్ హైడ్రోజన్ హబ్బులు ఏర్పాటు చేసిన ఘనత తమదేనని ఈ నోరు తిరగని నాయకుడికి తెలుసా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. అంతేకాదు ప్రతి కంపెనీలో స్థానికంగా ఉన్నవారికి 75% ఉద్యోగాలు ఇవ్వాలని చట్టం తీసుకొచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అని, మీ హయాంలో ఎప్పుడైనా ఇటువంటి ఆలోచన చేశారా? అని ఆయన ప్రశ్నించారు. లోకేష్ ఐ.టీ మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో 900 కోట్ల రూపాయల ఐ.టి ఎగుమతులు జరిగితే తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రం నుంచి 2500 కోట్ల రూపాయల ఐ.టి ఎగుమతులు జరిగాయని అమర్నాథ్ స్పష్టం చేశారు. విశాఖలో ఇన్ఫోసిస్ తో సహా 250 ఐటి కంపెనీలను నెలకొల్పామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. 2017లో లోకేష్ విశాఖలో మాట్లాడుతూ విశాఖలో ఐటీ కంపెనీల ఏర్పాటుకు అనువైన పరిస్థితులు లేవని చెప్పిన విషయాన్ని మంత్రి అమర్నాథ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై లోకేష్ చేసిన వ్యాఖ్యలను అమర్నాథ్ తీవ్రంగా పరిగణించారు. జగన్మోహన్ రెడ్డి తన కుటుంబ సభ్యులను చూసుకోవడం లేదంటూ లోకేష్ చేసిన వ్యాఖ్యలపై అమలా స్పందిస్తూ.. ఎన్టీఆర్ నీ తండ్రి చంద్రబాబు నాయుడు గురించి ఏమన్నారో తెలుసా? లక్ష్మీపార్వతి, హరికృష్ణ నీతండ్రిపై చేసిన వ్యాఖ్యల గురించి నీకు తెలుసా ?దగ్గుబాటి వెంకటేశ్వరరావు తను రాసిన పుస్తకంలో మీ నాన్న గురించి ఏం రాశారో నీకు తెలుసా? అంతెందుకు నువ్వు ఎంతగానో ప్రేమిస్తున్న పవన్ కళ్యాణ్ మీ నాన్న గురించి ఏం చెప్పారో గుర్తుందా? ? ఇవేవీ తెలుసుకోకుండా జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడటం సరికాదని మంత్రి అమర్నాథ్, లోకేష్ ను హెచ్చరించారు. పురందరేశ్వరిని కేంద్ర మంత్రిగా చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డిది అన్న విషయాన్ని లోకేష్ గుర్తించాలని అమర్నాథ్ సూచించారు.అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించేందుకు లోకేష్, చంద్రబాబు నాయుడు బృందం చేస్తున్న కుయుక్తులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఇప్పటికైనా

ఇదేనా గిరిజన పిల్లలకు సేవ చేస్తున్న లక్షణం

విద్యార్థుల ఆరోగ్య బాధ్యత హెచ్. ఎం.లదే
ప్రజలకు నమ్మకం కలిగే విధంగా సేవలు
రూ.5.50లక్షల వ్యయంతో చర్మవ్యాదుల సబ్బులు పంపిణీ
డెత్ ఆడిట్ చేస్తా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెన్షన్
ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్

పాడేరు ఫిబ్రవరి 20 : గిరిజన విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ తీవ్రమైన హెచ్చరికలు చేసారు. ఇదేనా గిరిజన పిల్లలకు సేవ చేస్తున్న లక్షణమని ప్రశ్నించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్ల పని తీసు మార్చుకోవాలని విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని అన్నారు. ఐటిడి ఏ సమావేశ మందిరంలో సహాయ గిరిజన సంక్షేమాధికారులు, గురుకులం ప్రిన్సిపాల్స్, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్లతో మంగళవారం ఆశ్రమ పాఠశాలల నిర్వహణ, విద్యార్థులకు అందిస్తున్న ఆరోగ్య సేవల, ఇటీవల జరుగుతున్న విద్యార్థుల మరణాలపై మండలాల వారీగా సమీక్షించారు. విద్యార్థులకు జ్వరాలు సోకినా, అనారోగ్య సమస్య వచ్చినా వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. విద్యార్థుల మరణాలపై తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేసారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులు మరణిస్తే సంబంధిత ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేసి ప్రభుత్వానికి సరెండరు చేస్తామని హెచ్చరించారు.విద్యార్థులు మరిణిస్తే వెంటనే డిడికి సమాచారం అందించాలని స్పష్టం చేసారు. విద్యార్థుల మరణాలపై డెత్ ఆడిట్ చేస్తామన్నారు. ప్రతీ చిన్న విషయానికి పోరాటాలుచేస్తారని విద్యార్థులు మరణాలపై ఎందుకు పోరాటాలు చేయడం లేదని నిలదీసారు. ప్రజలలో గిరిజన విద్యావ్యవస్థపై నమ్మకం పెరిగేలా పనిచేయాలని అన్నారు. సమాజంలో మనపై నమ్మకం దిగజారి పోతుందన్నారు. ప్రభుత్వ జనరల్ హాస్పటల్ (జిల్లా ఆసుపత్రి,పాడేరు) లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఒక వార్డు ఏర్పాటు చేయాలని ఆసుపత్రి అధికారులను ఆదేశించామని చెప్పారు. ఆశ్రమ పాఠశాలలు, గురుకుల విద్యార్థినీ విద్యార్థుల ఎక్కడ, ఎప్పుడు, ఎలా, మరిణించారు ? వ్యాదులు వచ్చినపుడు అందించిన వైద్య సేవలపై ఆరా తీసారు.విద్యార్థులకు చర్మ వ్యాదుల నివారణకు రూ.5.50 లక్షల వ్యయంతో సబ్బులు పంపిణీ చేసామని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు సందర్శించినపుడు సమస్యలను తన దృష్టికి తీసుకుని రావడం లేదని అన్నారు. కావలసిన వారిని డిప్యూటీ వార్డెన్గా నియమించండని హెచ్. ఎం.లు సిఫారుసులు చేస్తున్నారని అటువంటివి పునరావృతం జరిగితే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రధానోపాధ్యాయుడి ఆదేశాలు, ఉపాధ్యాయులు తప్పకుండా పాటించాలని నిర్లక్ష్యం ప్రదర్శిస్తే తన దృష్టికి తీసుకుని వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. డిప్యూటీ వార్డెన్ల మీద ఉన్న ఉత్సాహం పిల్లల ఆరోగ్యపై లేదన్నారు. అటు వంటి సిఫారసులు చేస్తే సస్పెండ్ చేస్తామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో ప్రధానోపాధ్యాలు సమన్వయం కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వైద్యం అందించడానికి విద్యార్థులను తీసుకుని వస్తే వెంటనే ఉప సంచాలకులు, ఎటిడబ్ల్యూ ఓలకు సమాచారం అందించాలని అన్నారు. రెండు రోజులు జ్వరంతో విద్యార్థి బాధపడితే వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం అందించాలని ఆదేశించారు.సికిల్సెల్ ఎనిమియా, మానసిక వ్యాదులు వంటి వ్యాదులతో బాధపడే విద్యార్థుల ఆరోగ్యంపై పేరు పేరునా ఆరా తీసారు. హృదయ సంబంధిత వ్యాదులు, మానసిక రుగ్మతులతో బాధపడే విద్యార్థులను గుర్తిస్తే ప్రత్యేక వైద్యం అందిస్తామని డబ్బు సమస్య లేదని చెప్పారు. అవసరమైతే హార్ట్ ఆపరేషన్ చేయిస్తామన్నారు.ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందించినా బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా పని చేయాలని స్పష్టం చేసారు. ప్రధానోపాధ్యాయులు సెలవు పెడితే పి ఓ అనుమతి తీసుకుని ప్రత్యామ్నాయంగా ఇన్చార్జి హెచ్. ఎం.ను నియమించాలని డిడిని ఆదేశించారు. ఉపాధ్యాయులు మద్యం సేవించి విధులకు హాజరవుతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని తీరు మార్చుకోవాలని స్పష్టం చేసారు. ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు పట్ల తలిదండ్రులు అసభ్యంగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదన్నారు. విద్యార్థుల హాజరు సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై సరైన సమాదానాలు చెప్పలేదని కొయ్యూరు గిరిజన సంక్షేమ ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. దేవ మూర్తి, హుకుంపేట బాలుర ఆశ్రమ పాఠశాల బాలురు-2 ప్రధానోపాధ్యాయుడు శోభా నాగభూషణంలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఉపసంచాలకులు లను ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలకు సంబంధిత ప్రధానోపాధ్యాయులను నోడల్ అధికారులగా నియమిస్తూ సమావేశంలో ఉత్తర్వులు జారీ చేసారు. ఐటిడి ఏ లో ఏర్పాటు చేసిన హెల్ కాల్ సెంటర్ సేవలను వినియోగించు కోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. హెల్త్ కాల్ సెంటర్ ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉండి అవసరమైన వెంటనే అంబులెన్సు సమకూర్చి ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తారని అన్నారు. 1800 4250 0004 నెంబరు కాల్ చేయాలన్నారు. అనారోగ్యంగా ఉన్న విద్యార్థులు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినపుడు ప్రత్యేకంగా సిక్ రూం ఏర్పాటు చేయాలని ఇళ్లకు పంపించ కూడదన్నారు. తలిదండ్రులకు నాటు వైద్యం వాడకుండా అవగాహన కల్పించాలని చెప్పారు.ఈ సమావేశం లో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ. కొండల రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. సలీం భాషా, ఎటిడబ్ల్యూ ఓలు ఎల్.రజని, మల్లిఖార్జున రావు, వెంకట రమణ, క్రాంతి, 11 మండలాల ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గురుకుల కళాశాలల ప్రిన్సిపాల్స్, డిప్యూటీ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న
నూతన కలెక్టర్ విజయ సునీత

పాడేరు,ఫిబ్రవరి 20,మేజర్ న్యూస్ :హుకుంపేట మండల పరిధి మరం పంచాయతీ లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన మత్స్య గుండం లోని శ్రీ శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారినీ మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కలెక్టర్ విజయ సునీత కుటుంబ సమేతంగా దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, మత్స్య గుండం వద్ద ఉన్న మత్స్యమ్మలకు ప్రసాదం అందజేసి ఆనంద పరవసులయ్యారు , ఈ సందర్భంగా కలెక్టర్ విజయ సునీత (ఐఏఎస్) ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా తో సన్మానించి, ఆలయ చరిత్ర పుస్తకాన్ని అందజేసి ఆలయ విశిష్టతను వివరించారు ,ఈ కార్యక్రమం లో మరం పంచాయతీ సర్పంచ్ మరం. శాంత కుమారి, ఆలయ కమిటీ ప్రతినిధులు తమర్భ. అప్పారావు, మినుముల గోపాల పాత్రుడు, పాంగి. మత్స్య కొండ బాబు, మరం సింహ చలం నాయుడు, మరం రమేష్ నాయుడు, మరం రాంబాబు నాయుడు, తమర్భా భీమ్ బాబు, వంతల ఈశ్వర్, అల్లంగి బాలయ్య,వీఆర్ఓ సూర్య ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

పవన్ కళ్యాణ్ సమక్షంలో
జనసేనలోకి బమ్మిడి ఎల్లాజీ

ఆరిలోవ, (మేజర్ న్యూస్) విశాఖ జిల్లా బిజెపి పార్టీలో ఓబీసీ పార్లమెంట్ సెక్రటరీగా, తూర్పు నియోజకవర్గం సోషల్ మీడియా కో - కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న బొమ్మిడి ఎల్లాజీ నోవేటల్ హోటల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో విశాఖ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన కండువా ధరించి పార్టీలో చేరారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ విజయకేతరం ఖాయమని ఎల్లాజీ తెలిపారు

ఊడేరులో చింతాలమ్మ తల్లిని దర్శించిన రత్నాకర్ - అచ్యుత దంపతులు

అనకాపల్లి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలోని ఊడేరు గ్రామంలో వెలసిన చింతాలమ్మ తల్లి పండుగ సందర్భంగా తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు మంగళవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, తెదేపా నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు దాడి రత్నాకర్ దంపతులను ఘనంగా గజమాల వేసి ప్రత్యేకంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో దూసుకు పోతున్న తెదేపా యువ నాయకులు కిల్లు.వెంకట రమేష్ నాయుడు

పాడేరు,ఫిబ్రవరి 20,మేజర్ న్యూస్ :పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి (ఆశావాహులు) కిల్లు వెంకట్ రమేష్ నాయుడు గ్రామాల్లో దూసుకు పోతూ ప్రచారం ముమ్మరం చేశారు. లోలంగి పాడు గ్రామం. మరియు ఐనాడ పంచాయతీ అలుగురు గ్రామం. చీమలపల్లి గ్రామాలకు పర్యటన చేస్తూ ప్రజలకు తెదేపా మేనోపేస్ట్ 6పథకాలపై ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా కిల్లు. వెంకట రమేష్ నాయుడు మాట్లాడుతూ 2024 ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉండాలని, నియోజకవర్గం లో అన్ని మండలాలు అన్ని, పంచాయతీలలో గ్రామ గ్రామన్న. వాడవాడల తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగాకార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ని మనమందరం చూడాలనే ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే మన ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మార్చే బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ (సూపర్ సిక్స్ పథకాలను) ప్రతి ఇంటికి కరపత్ర రూపంలో తీసుకెళ్లడం ధ్యేయంగా మనమందరం సంఘటితంగా పనిచేయాలని అన్నారు . ఏదైతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధమని సభలతో ప్రజల ముందుకు వస్తున్నారో. మా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నిన్ను ఎప్పుడ ఎప్పుడ అంటూ ఇంటికి పంపించడానికి సిద్ధంగా ఉన్నారని ముక్తకంఠంతో తెలియజేస్తున్నామని మనం ప్రచారం వేగవంతం చెయ్యాలన్నారు, ప్రజా పరిపాలన గాలికి వదిలేసి ఏ ముఖం పెట్టి సిద్ధమంతున్నాడో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఉల్లి రామారావు, మాజీ సర్పంచులు మూడవ వెంకటేశ్వర్లు. బాకూరు బాలరాజు. మాజీ ఎంపీటీసీ సభ్యులు సాగేని బోంజుపడాల్. గెమ్మెలి నవరజు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శోభ శ్రీనివాసరావు. అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

అరకులో కంటి వైద్య శిబిరం

డుంబ్రిగుడ ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :-మండలంలోని అరకు సంత బయలు గ్రామంలో వద్ద ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 114 మంది కంటి వ్యాధిగ్రస్తులు పాల్గొనగా వారికి కంటి వైద్యులు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. మరో 18 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం రిపర్ చేశారు. గతంలో వైద్య శిబిరం నిర్వహించి కళ్లద్దాలు అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలను కూడా పంపిణి చేశారు. ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ జి శారద మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో గిరిజ నులకు ఎల్వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ శిబిరం నిర్వహించి వైద్య సేవలు అందించడం ఎంతో ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కంటి ఆప్తల్ మెట్రిస్ట్ వై శ్రీకృష్ణ, టెక్నీషియన్ పి వి సత్యనా రాయణ, సాయి కుమార్, రాజు ఎల్వి ప్రసాద్ ఇనిస్టిట్యూట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్టీలో ఘనంగా పరదేశమ్మ పండుగ
పసుపు, కుంకుమలు సమర్పించిన భక్తులు

అనకాపల్లి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలోని పిసినికాడ గ్రామ పంచాయతీ శివారు బీఆర్టీ కాలనీలో కొలువైవున్న పరదేశమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు పసుపు, కుంకుమలు అమ్మవారికి సమర్పించి అమ్మవారి ఘటాలను గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు దాడి రాజేశ్వరి, బండి రాధిక, ఎమ్ ఎమ్ నాయుడు, పొలమరశెట్టి నూకరాజు తదితరులు పాల్గొన్నారు

వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫాతో 83 జంటలకు రూ.78.75 లక్షలు
జిల్లా కలెక్టర్ విజయ సునీత

పాడేరు,ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :మంచి సంకల్పంతో అడు గులు వేసిన పథకం లబ్దిదారులకు ఉపయోగకరమని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. యస్.సి., ఎస్.టి., బి.సి., మైనార్టీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలోని ఆడ పిల్లలకు వై.యస్.ఆర్. కళ్యాణమస్తు, ముస్లిం, మైనార్టీ ఆడ పిల్లలకు వై.యస్.ఆర్. షాదీ తోఫాలను తల్లుల బ్యాంకు ఖాతాలో వీడియో కాన్ఫరెన్స్ లో డిబిటి ద్వారా మంగళవారం ముఖ్యమంత్రి జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా అక్టోబర్ - డిసెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న రాష్ట్రంలోని అర్హులైన 10,132 మంది లబ్దిదారులకు "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" క్రింద రూ. 78.53 కోట్ల ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు చెప్పారు. బాల్య వివాహాల నివారణ, పిల్లల చదువులను ప్రోత్సాహించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లా నుండి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత మాట్లాడుతూ జిల్లాలో కులాంతర వివాహాలు చేసుకున్న 83 జంటలకు రూ. 78.75 లక్షలు జమచేయడం జరిగి0దన్నారు. అందులో నియోజక వర్గాల వారీగా చూసుకుంటే అరకు వ్యాలీ నియోజకవర్గంలో 32 జంటలకు రూ.32.50 లక్షలు, పాడేరు నియోజకవర్గంలో 20 జంటలకు రూ.18.85 లక్షలు, రంపచోడవరం నియోజకవర్గంలో 31 జంటలకు రూ.27.40 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు. మహిళలకు 18 సంవత్సరాలు, పురుషలకు 21 సంవత్సరాలు వయసు నిండిన తరువాతనే వివాహం చేయాలనీ కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ప్రతి వివాహితులు తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణత కావాలని ఆమె కోరారు. ఇలాంటి నియమాలు వలన బాల్య వివాహాలు నివారించేందుకు అవకాశం ఉండటమే కాకుండా, చదువు పై ఉన్న ప్రాధాన్యత తగ్గకుండా ఉండేందుకు ప్రభుత్వం మంచి ఆలోచనతో ఈ పథకాలు ప్రవేశ పెట్టినట్లు కలెక్టర్ వివరించారు. స్థానిక శాశన సభ్యురాలు కే. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించి తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు వారికి అండగా నిలుస్తూ ఎస్. సి., ఎస్.టి. ,బి.సి., మైనార్టీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలోని ఆడ పిల్లలకు వై.యస్.ఆర్. కళ్యాణమస్తు, ముస్లిం, మైనార్టీ ఆడ పిల్లలకు వై.యస్.ఆర్. షాదీ తోఫా ద్వారా వారి తల్లుల బ్యాంకు ఖాతాలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రోత్సాహాన్ని జమ చేసినట్లు వివరించారు. తల్లిదండ్రులకు భారం కాకుండా ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నూతన వధూ వరులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లబ్దిదారులకు నమూనా చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పి.డి వి.మురళి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. జనార్ధన రావు, క్ల్యానమస్తూ కోఆర్డినేటర్ ఎన్. జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో అక్షరాస్యత కేంద్రం ప్రారంభం

డుంబ్రిగుడ మేజర్ న్యూస్:- మండల కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని అల్లూరి జిల్లా లీడ్ మేనేజర్ రవితేజ మంగళవారం ప్రారంభించారు. యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ పాల్గొని ప్రతినిధులతో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా బ్యాంకు అందించే సేవింగ్ పథకాలు, రుణ పథకాలు, బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా లీడ్ మేనేజర్ రవితేజ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు బ్యాంకింగ్ పట్ల అవగాహన కలిగించేందుకు చర్యలు చేపడు తున్నామన్నారు. బ్యాంకు ఖాతాదారులు వ్యక్తిగత ఓటీపీలు, పిన్ నంబర్లను గోప్యత పాటించి మోసాలకు గురికాకుదన్నారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా బ్యాంకింగ్ సేవలను విస్తృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫరేషన్ రాష్ట్ర కోర్డినేటర్ అశోక్, జిల్లా కో-ఆర్డినేటర్ హరి, ఎస్ఎల్ కౌన్సిలర్ శ్రీరిష,క్రిష్ణకుమారి, సత్యారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ విశాఖ జిల్లా విద్యార్థి విభాగం
ప్రధాన కార్యదర్శిగా నీలి ఉదయ్.

మర్రిపాలెం, మేజర్ న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా నీలి ఉదయ్ నియమితులయ్యారు. పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ విశాఖ జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా నీలి ఉదయ్ ను నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నీలి ఉదయ్ మాట్లాడుతూ ఈ నియమకానికి కారణమైన జాతీయ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర అనుబంద విభాగాల ఇన్చార్జి విజయసాయిరెడ్డి, ప్రాంతీయ సమన్వయకర్త వై.వి సుబ్బారెడ్డి, ప్రాంతీయ ఉప సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్, పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి సత్యనారాయణ, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, 41వ వార్డ్ అధ్యక్షులు ఎన్. మైకల్ రాజు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నియమాకం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో విద్యార్థులందరినీ ఐక్యపరిచి, పార్టీ విజయానికి అహర్నిశలు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

రహదారి భద్రత మనందరి బాధ్యత
- అనకాపల్లి ట్రాఫిక్ ఎస్ఐ నర్సింగరావు

అనకాపల్లి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్: అనకాపల్లి గాంధీనగరంలో క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ హెడ్ ఇంజరస్ ఫౌండేషన్, హీరో మోటార్ కంపెనీ వారి సహకారంతో సాయి శక్తి గవర్నమెంట్ ఎయిడెడ్ హై స్కూల్ నందు రోడ్ సేఫ్టీ అవేర్నెస్ క్యాంపు నిర్వహించి ఎల్కేజీ టు థర్డ్ క్లాస్ పిల్లలకు అంటే 8 సంవత్సరాలలోపు పిల్లలకు 195 మందికి హెల్మెట్స్ అనకాపల్లి ట్రాఫిక్ ఎస్ఐ నర్సింగరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ తల్లిదండ్రులకే కాకుండా పిల్లలు కూడా హెల్మెట్లు ధరించి ప్రయాణం చేయాలని రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా రహదారి భద్రత నియమాలు పాటించాలని, రహదారి భద్రతా వారోత్సవాలు భాగంగా ఈ కార్యక్రమం చేసినందుకు క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ వారిని అభినందిస్తున్నానని అన్నారు. అదేవిధంగా సాయి శక్తి స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాస్టారు కి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ ప్రతి పిల్లవాడికి హెల్మెట్లను అందజేశారు. అదేవిధంగా హైస్కూల్ పిల్లలకు నిర్వహించిన ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు ఎస్ఐ నరసింగరావు చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం నిరచించారు క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి మల్ల నాగేశ్వరావు మాట్లాడుతూ మా సంస్థ తరపున రోడ్ సేఫ్టీ అవేర్నెస్ క్యాంపు విశాఖపట్నం అర్బన్, అనకాపల్లి అర్బన్ ఏరియాలో ఐదువేల మంది పిల్లలకి హెల్మెట్స్ డిస్ట్రిబ్యూట్ చేయాలని, అదేవిధంగా15000 మంది పిల్లలకి అవేర్నెస్ క్యాంపు చేయాలని ప్రణాళికని రూపొందించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడానికి హెల్మెట్ చాలా ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి స్కూల్ ప్రిన్సిపాల్ నాగరాజు, శ్రీ సరస్వతి విద్యానికేతన ప్రిన్సిపాల్ వర్మ, ప్రణతి స్కూల్ ప్రిన్సిపాల్ సతీష్, ఇద్దరు ట్రాఫిక్ కానిస్టేబుల్స్, స్కూల్ సిబ్బంది, సుమారు 25 మంది పేరెంట్స్ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు అభినందన కార్యక్రమం.

పాయకరావుపేట ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:మండలంలోని శ్రీ రాంపురం అలాగే ప్రక్కన ఉన్న పది గ్రామాల సచివాలయాల్లో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు మంగళవారం శ్రీ రాంపురం గ్రామంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సేవా మిత్ర,సేవ రత్న,సేవ వజ్ర అవార్డులకు ఎంపికైన వాలంటీర్లను శాలువ,బ్యాడ్జీలు, ప్రశంసా పత్రాలు,నగదు బహుమతులతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజం ఎమ్మెల్యే,పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ కంబాల జోగులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన వాలంటీర్ల వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్,వైకాపా మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా,జడ్పిటిసి లంక సూర్యనారాయణ,పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా శ్రీను,చోడి పిల్లి శ్రీను,దేవవరపు రాజేష్ ఖన్నా,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,ఎంపీడీవో కె. స్వప్న,పంచాయతీ కార్యదర్శి వై.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించిన - కె.కె రాజు

అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ విశాఖ ఉత్తర నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు ఇంకా జరగవలసిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జీవీఎంసీ అధికారులుతో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు స

చింతలపాలెంలో ఘనంగా
చిట్టీ పాప తీర్ధ మహోత్సవం

కొత్తవలస,ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్ మండలంలోని చింతలపాలెం గ్రామం లొ చిట్టీ పాప తీర్ధ మహోత్సవం ఘనంగా నిర్వహించరు. భీష్మ ఏకాదశి పర్వదినాన మంగళవారం మాకిన నరసింహ ఆచార్యుల పాత్రుడు సర్పంచ్ మాకిన సీతారామ పాత్రుడు(నవీన్) కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో మంగళవారం తీర్ధ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మంగళవారం ఉదయం వేదిక వద్ద ప్రముఖ అవధాన విద్యా సరస్వతి డా. బురుసు అపర్ణ భాతం లొ ముఖ్య ఘట్టాలపై సాహితీ గోష్టి పలువురుని ఆకట్టున్నది. అనంతరం ప్రముఖ నృత్య. బుల్లుతర కళాకారుని. ఎం సాయి సుప్రజను ప్రముఖులు ఘనంగా పుష్ప గుజ్జాలిచ్చి సా లువతోఘనంగా సత్కరించారు సాయంత్రం ఆలయ ప్రాంగణంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాకిన కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

వాలంటీర్ల సేవలకు సత్కారం

గరుగుబిల్లి, ఫిబ్రవరి20, మేజర్ న్యూస్: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అంద జేయడములో వాలంటీర్ లు చేస్తున్న సేవలకు అధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈమేరకు పెద్దూరు గ్రామ సచివాలయాల పరిధిలో పెద్దూరు, బురద వెంకటాపురం గ్రామాలకు చెందిన సేవా మిత్రలుగా ఎంపికైన వాలంటీర్లకు పెద్దూరు గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉపసర్పంచ్ తెర్లి ఎళ్ళము నాయుడు, బురద వెంక టాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బొచ్చ లక్ష్మీలు ఘనంగా సత్కరించారు. అమోఘమని రావుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్) అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామ సచివాలయంలో వాలం టీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా సేవామిత్రలుగా ఎంపికైన వాలంటీర్లకు సోమ వారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు చేస్తున్న సేవలను కొనియా డారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు బిడ్డిక సుభద్ర, పల్ల ప్రవీణ్ కుమార్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రాపు శ్రీనివాసరావు, గుంట్రెడ్డి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పైఉల్లిభద్రలో ఇంటింటి ప్రచారం

టీడీపీ నాయకులు తవిటినా యుడు, నారాయణస్వామిలు

గరుగుబిల్లి, ఫిబ్రవరి20, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్య మని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి మరడాన తవిటి నాయుడు అన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో క్లస్టర్ ఇన్చార్జిలతో కలిసి డోర్ టు డోర్ వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ గురించి వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు లేదా నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి అందజేయడం, అదేవిధంగా స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి పది హేను వేల రూపాయలు చెల్లించడం జరుగు తుందన్నారు. ప్రతి రైతుకు ఏటా20 వేల రూపా యలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగు తుందన్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర కార్య క్రమాల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగిం దన్నారు. ఈకార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరడాన నారా యణస్వామి, తంగుడు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

తోటపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో తనిఖీలు

కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపీడీవో సూర్యనారాయణ

గరుగుబిల్లి, ఫిబ్రవరి 20, మేజ ర్ న్యూస్:జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమముతో అందరికీ అందుబాటులో వైద్యంతో పాటు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యముగా ప్రభుత్వం శ్రీకార%శీ% చుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను మంగళవారం మండలపరిధిలోని తోటపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈకార్యక్రమంను పరిశీలించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ మాట్లాడుతూ వైద్య సహాయం నిమిత్తంవచ్చే వారికి ప్రత్యేక వైద్య నిపుణులు తనిఖీలు నిర్వహించడంతో పాటు మందులను అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధముగా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్య క్రమంపై అవగాహన కల్పిం చారు.ప్రజారోగ్య పరి రక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తలపెట్టారన్నా రు. ప్రజలు ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కే కార్తీక్ కోరారు. ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమని పేదవారికి నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి జగనన్న ఆరోగ్యసు రక్షకార్యక్రమమును ప్రారంభిం చడం జరిగిందన్నారు. ఈకార్య క్రమంలో గ్రామపం చాయతీ కార్యదర్శులు సూరు శ్రీను వాసరావు ,నీరస రవి కుమార్ , వైద్య సిబ్బంది గుంట్రెడ్డి సురేష్ కుమార్ తదితరులు పాల్గొ న్నారు

సాయిట్రస్టు ద్వారా అక్కేన మాధురి సుధ అందిస్తున్న వైద్య సేవలు భేష్

-మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీని వాసుల నాయుడు.

విజయనగరం బ్యూరో ఫిబ్రవరి20(మేజర్ న్యూస్): సాయిట్రస్టు ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి సకాలంలో మెరుగైన వైద్య చికిత్స చేసి ప్రాణాలు కాపాడటమే కాకుండా సాయి ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య సేవలందించిన శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ అక్కెన మాధురి సుధ సేవలు స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. విజయనగరానికి చెందిన వ్యక్తి ఇటీవల పెట్రోలు తాగి ప్రాణాపాయ స్థితిలో సాయి ఆసుపత్రిలో చేరగా డాక్టర్ అక్కెన సుధామాధురి తక్షణం రోగికి మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడారు. డాక్టర్ మాధురి సేవలను గుర్తించిన ఎస్ వివిఎన్ నగర్ వాకర్స్ క్లబ్ సభ్యులు మంగళవారం ఆసుపత్రిలో అభినందన సత్కారం నిర్వహించారు. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు డాక్టర్ సుధామాధురి, డాక్టర్ నాగశ్రీకర్ దంపతులను ఉచితరీతిన సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా డాక్టర్ శ్రీరామమూర్తి ప్రజలకు ఉచిత వైద్యసేవలందిస్తూ సేవ చేస్తున్నారని, వారి వారసత్వంగా ఆయన కోడలు సుధామాధురి వైద్య సేవలందించటం మరింత అభినందించ దగ్గ విషయమన్నారు. వైద్యం ఖరీదయిపోయిన తరుణంలో సాయి ఆసుపత్రిలో పేదలకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలు ఆదర్శప్రాయంగా నిలుస్తాయన్నారు. రోగి ప్రాణాలను కాపాడటం వైద్యుని వృత్తే అయినప్పిటికీ సేవాభావంతో వారిని ఆదుకోవటం గొప్ప విషయమన్నారు. సుమారు లక్ష రూపాయల ఖర్చు అయినప్పటికీ రోగి ఆర్థిక స్థితి గమనించి ఉచిత వైద్య సేవలు అందించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్వివిఎన్ నగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు శివరామకృష్ణ, ఒబ్బిలిశెట్టి రాంజీ, ఏడుకొండలు, చెలమాజీ, వెత్సా సత్యనారాయణ మూర్తి, బ్రహ్మాజీ, ఎపి ట్రేడర్స్ అసోసియేషన్ నాయకులు అప్పారావు, నాలుగెస్సుల రాజు, రొంగలి రామారావు తదితరులు సుధామాధురి దంపతులకు అభినందనలు తెలిపారు

ఘనంగా ప్రారంభమైన బాబా ఖాదర్ వలి ఉరుసు మహోత్సవం

విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 20:(మేజర్ న్యూస్): విజయనగరం అధ్యాత్మిక చక్రవర్తి, హజరత్ సయ్యద్ షహిన్ షా బాబా ఖాదర్ వలి ర.అ. 65వ మహా సూఫీ సుగంధ మహోత్సవాలువాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు మంగళవారం ఉదయం 6 గంటలకు పవిత్ర ఖురాన్ షరీఫ్ పఠనంతో ఉరుస్ మహోత్సవం ప్రారంభమయ్యాయి. అనంతరం ఖాదర్ బాబా దర్బార్ నుంచి ఖాదర్ బాబా ప్రియ శిష్యులు హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదర్ బాబా వారి సూఫీ ఆధ్యాత్మిక వారసులైన చీమల పాడు సూఫీ పీఠాధిపతి మొహమ్ముద్ ఖ్వాజా మోహియునుద్దీన్ షా తాజ్ ఖాదరి, విజయనగరం దర్గా, దర్బార్ షరీఫ్ ముతవల్లి డా. మొహమ్ముద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ నేత్రుత్వంలో అశేష బాబా భక్తులు, ప్రేమికులతో కలిసి ఫకీర్ మేళా, దప్పు వాయిద్యాలతో ఖాదర్ బాబా దర్గాకు ఊరేగింపుగా వెళ్లి బాబా దివ్య సమాధికి సుగంధ పరిమళ ద్రవ్యాలను, పూలు, గజమాలలుతో చాదర్ సమర్పణ గావించారు. విశ్వ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసి దర్గా సన్నిధిలో జెండా స్థాపన చేసి ఉరుసు మహోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. భారీగా తరలి వచ్చిన భక్తుల కోసం దర్బార్లో ఏర్పాటు చేసిన బారీ లంగర్ ఖానాలో దివ్య అన్న సమారాధనను ఖ్వాజా బాబా ప్రారంభించి అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా సూఫీ పీఠాధిపతి సజ్జాద నషీన్ ముహమ్మద్ ఖాజా మోహియుద్దీన్ షా ఖాదరి భక్తులనుద్దేశించి మాట్లాడుతూ ఉరుసులో ప్రధాన ఘట్టం బుధవారం జరుగుతుందని తెలిపారు. బాబా ఖాదర్ వలి జీవించి ఉన్న కాలంలో చిత్రీకరించిన ఆయన చిత్ర పటాన్ని చాదర్, పూలు, సుగంధ ద్రవ్యాలతో ఒక ప్రత్యేక వాహనంపై ఉంచి నషాన్, చాదర్, సందల్ షరీఫ్ లతో, ఫకీర్ మేళా ఖవ్వాలీలతో దర్బార్ షరీఫ్ నుంచి నగర పుర వీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం అశేష భక్తుల కోసం భారీ లంగర్ ఖానాలో దివ్య అన్న సమారాధన అర్ధ రాత్రి వరకు నిర్విరామంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గురువారం జరిగే చాదర్ సమర్పణ, దస్తార్ బందీ, భక్తులకు తబరుక్ ప్రసాదాల పంపిణీ, సలామ్ ఖుల్ షరీఫ్ తో ఉరుస్ సమాప్తం అవుతుందన్నారు.

ఖాదర్ బాబా ఆధ్యాత్మిక విప్లవ కారుడు : ఖ్వాజా మోహియునుద్దీన్

భారత్ దేశంలో 850 ఏళ్ళ క్రితం హజరత్ బాబా ఖ్వాజా మోహియునుద్దీన్ ద్వారా సూఫీ సంప్రదాయమనే ఆధ్యాత్మిక విప్లవం వచ్చిందని ఆ మార్గంలో ఉద్భవించిన అధ్యాత్మిక విప్లవకారుడు హజరత్ బాబా ఖాదర్ వలి అని కీర్తించారు. ఆయన ద్వారా 1900 నుంచి 1961 వరకు విజయనగరంలో అధ్యాత్మిక విప్లవం పురుడుపోసుకుందన్నారు. ఈ ఆధ్యాత్మిక విప్లవం ద్వారా ఖాదర్ బాబా అనేక మంది ముస్లిం, ముస్లిమేతరులను సూఫీ పరంపర వారసులుగా తీర్చిదిద్దారని అన్నారు. అప్పలస్వామి నాయుడు అనే వ్యక్తిని ఫరీద్ మస్తాన్ అవులియాగాను , ఖమ్మంలో బెల్లంకొండ లక్ష్మి నారాయణను బాబా అజీమ్ ఖాన్ గా, మారుమూల కృష్ణా జిల్లా చీమలపాడులో ఒక బాలుడిపై తన కృపా కటాక్షాల నుంచి అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబాగాను తయారు చేసారని అన్నారు. విజయనగరం ఖాదర్ బాబా దర్గా విశ్వ శాంతికి నిలయమని, జాతీయ సమైక్యతకు చిరునామా అని, ప్రేమ, సత్యం, దయ అనే అధ్యాత్మిక పునాదు రాళ్లతో ఈ పుణ్య క్షేత్రం నిర్మితమైందని అన్నారు. విశ్వ విస్ఫోటనంకి అణు బాంబులు, హైడ్రోజన్ బాంబులు కారణం కాదని, మనుషుల్లో ఉన్న కోపం, అసహనమే అతిపెద్ద కారణమని బాబా ఉద్భోదించారు. మనిషిలో ఉన్న కోపమే కుటుంబాలను, జీవితాలు నాశనం అవుతున్నాయని ప్రాంతాలు చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. ప్రతాలు, యగ్జయాగాలు చేసి చోట కన్నా సహనంతో ఉన్న వారి పక్కనే భగవంతుడు నెలవై ఉంటాడని ప్రవచించారు. సాటి మనిషిని ప్రేమతో చూడాలని, అదే భగవంతుడుని చేరుకునే సరళమైన మార్గమని విశ్వ సమాజానికి పిలుపునిచ్చారు

అంగరంగ వైభవముగా వెంకటే శ్వరస్వామిపరిణయం

గోవింద నామస్మరణతో పులకించిన తోటపల్లి

కళ్యాణం తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

ఈఓ సూర్యనారాయణ, ట్రస్ట్ బోర్డు,చైర్మన్ సత్యనారాయణ లు

గరుగుబిల్లి ,ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్: పవిత్ర నాగవలి నదీ తీరమున స్వయం వ్యక్తమై వెలసి ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన గరుగుబిల్లి మండలం తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి, పద్మా వతి అమ్మవార్ల కళ్యాణ మహో త్సవమును మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవార్ల కళ్యాణ మును జరిపించుకు నేందుకు మరియు కళ్యాణ మును తిలకించేందుకు పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి ఏటా మాగశుద్ధ ఏకాదశి పర్వదినం రోజున ఆలయ ప్రాంగణంలో శ్రీవెంకటేశ్వర స్వామి, మరియు పద్మావతి అమ్మ వార్ల వార్షికకళ్యాణ మహోత్సవమును దేవస్థానం అధికారులు నిర్వహిస్తున్నారు. ఉదయం సుప్రభాత సేవ ఆరాధన,మంగళశాసనములు, విశేష హెూమములు,శా త్తుమురై, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ఎదురు సన్నాహెూత్సవముతో పాటు స్వామివారి తిరువీధి మహెూ త్సవం జరిగింది. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో ఖడ్గవలసకు చెందిన కిమిడి శ్రీరామ్మూర్తి,భాగ్య లక్ష్మి , దంపతులుచే అన్న సమా రాధన కార్యక్రమమును నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘ ట్ట%శీ%కు చెందిన ప్రముఖ యజ్ఞ యాగ కర్త అసంఖ్యాక దేవాల యాల ప్రతిష్టాపకులు బ్రహ్మశ్రీ ఎస్ వి ఎల్ ఎన్ శర్మ యాజి, సంపూర్ణ పర్యవేక్షణలో ఆల య ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు, వి వి శశి ధర్ , ఫణిధర్, పీసపాటి గౌత మ్, మణిహారం శేషాచార్యులు, తదితరుల సహకారంతో కళ్యాణ మహెూత్సవం అత్యంత వైభవోపేతముగా నిర్వహిం చడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి వి సూర్యనారాయణ , తోటపల్లి ఆలయాల ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మర్రాపు సత్యనా రాయణలు తగు చర్యలు చేపట్టారు.ఈకార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, మార్కొండ మురళీ నాయు డు,మరిశర్ల బలరాము నాయుడు, పెడారపు పోలి రాజు తదితరులు పాల్గొన్నా రు.

ప్రధాన రహదారుల్లో పారిశుద్ధ్యానికి విఘాతం కలగకుండా చూడండి

నగరపాలక సంస్థ కమిషనర్ యం.మల్లయ్య నాయుడు

విజయనగరం టౌన్, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:ప్రధాన రహదారుల్లో పారిశు ద్ధ్యానికి విఘాతం కలగకుండా వీధివిక్రయదారులు ఎవరు ప్రాంతాలను వారే పరిశుభ్రపరుచుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ యం.మల్లయ్య నాయుడు సూచించారు. ఈ మేరకు ఈరోజు ఉదయం నగరంలోని పలు ప్రధాన రహదారులను పరిశీలించారు.పారిశుద్య ప్రక్రియ ఏ విధంగా ఉందో గమనించారు. అయితే కొన్నిచోట్ల వీధి విక్రయదారులు చెత్తాచెదారాలను వేయడాన్ని గమనించి పరిస్థితిలో మార్పు తీసుకురావాలని అక్కడున్న పారిశుధ్య పర్యవేక్షకులకు, సిబ్బందికి ఆదేశించారు. అలాగే వీధివిక్రయదారులకు అవగాహన కల్పించి విక్రయ ప్రాంతాలలో పరిశుభ్రత వాతావరణం నెలకొనే విధంగా స్వీయ పరశుభ్రత విధానాన్ని పాటించవలసిందిగా సూచించారు. అనంతరం పాలాస్పత్రిలో ఉన్న మస్తర్ పాయింట్ కి వెళ్లి సిబ్బంది రిజిస్టర్లు పరిశీలించారు. అందరి సహకారంతో నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు.

పారిశుధ్య కార్మికుల సేవలు మరువరానివి

నగర మేయర్ విజయలక్ష్మి

విజయనగరం టౌన్, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న పారిశుధ్య కార్మికుల సేవలు మరువరానివని నగర మేయర్ విజయలక్ష్మి అన్నారు. ఈరోజు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఔట్సోర్సింగ్, రెగ్యులరైజ్ కార్మికులకు వస్త్రాలను పంపిణీ చేశారు. మహిళలు ఒక్కొక్కరికి మూడు చీరలు, రవికలు, తువ్వాలను, పురుషులకు మూడు జతల ఏకరూప దుస్తులు, మూడు తువ్వాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 622 మంది పారిశుధ్య కార్మికులకు ప్రతి ఏడాది వలె ఈసారి కూడా దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం అటెండర్లకు కూడా ఏకరూప దుస్తులు అందించామన్నారు. ప్రతిరోజు నగర పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం మల్లయ్య నాయుడు, వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు, సహాయ కమిషనర్ తిరుమల రావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, కార్పొరేటర్లు కంటుభుక్త తవిటి రాజు, నడిపిల్లి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అయ్యాక పాత్రుల మాజీ అధ్యక్షులు

శరబన్న పాత్రుడు హఠాత్ మరణం. సంఘానికి తీరని లోటు

కొత్తవలస, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్ మండలంలోని కొత్త సుంకరపాలెం గ్రామానికి చెందిన రాష్ట్ర అయ్యర్క పాత్రుల సంఘం మాజీ అధ్యక్షులు పెదిరెడ్ల శరబన్న పాత్రుడు సోమవారం రాత్రి 11 గంటల సమయంలో హఠాత్తుగా మరణించారు. ఆయన కొత్తవలస పరిసర ప్రాంతాలలో డాక్యుమెంటరీ రైటర్ గా పేరు ప్రఖ్యాతలుగాంచిన వ్యక్తి అదేవిధంగారాష్ట్ర అయ్యరక పాత్రుల సంఘం అధ్యక్షులుగాను ప్రాంతీయ సంఘానికి గౌరవ అధ్యక్షులుగాను ఎనలేని సేవలు అందించారు. ఈ మరణ వార్త విన్న ఎమ్మెల్యే కడుబండి. రాష్ట్ర కొప్పులవేలమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు బాబు. ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ. మేలాస్ట్రి అప్పారావు పిఎసిఎస్ చైర్మన్ గోరపల్లి శివ. నాయకులు మధినఅప్పల రమణ. పి ఎస్ ఎన్ పాత్రుడు జయప్రకాష్ బాబు. ప్రముఖ వ్యాపారవేత్త మురుకూరు నాని పెదిరెడ్ల శ్రీనివాస్(వైస్)పలువురు సర్పంచులు ఆయన పార్తి దేహం వద్ద పుష్ప గుజ్జా ఉంచి నివాళులర్పించారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు కొనియాడారు .

కనీస వేతనం గిట్టు బాటు అయ్యేలా చర్యలు చేపట్టాలి

గరుగుబిల్లి, ఫిబ్రవరి 20, మేజ ర్ న్యూస్:ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు కనీసవేతనం తగ్గ కుండా సాంకేతిక సహాయకులు కొలతలు ఇచ్చిపనులు చేయిం చాలని ఉపాధి హామీ పథకం ఏపీడి గుంట్రెడ్డి శ్రీహరిరావు అన్నారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం ఏపీవో మండల గౌరీనాథ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వేతనదారులకు సంబంధించిన మస్టర్లను పరిశీలించారు అనంతరం ఏపీ డి శ్రీహరిరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు నిర్దేశించిన వేతనం గిట్టుబాటు అయ్యేలా ఉపాధి హామీపథకం అధికారులు ముందుగా కొలత లు ఇచ్చిన అనంతరం పనులు చేయించాలని ఈసందర్భంగా సూచించారు. వేతనదారులకు విధిగావేతనం గిట్టు బాటు అయ్యేలా ఉపాధి హామీ పథకం అధికారులు చర్యలు తీసు కోవాల్సి ఉందన్నారు. అదే విధంగా ఉపాధి హామీప థకం పనుల్లో అధిక సంఖ్యలో వేతన దారులు పాల్గొనేలా చర్యలు చేపట్టాల్సి ఉందని ఈసంద ర్భంగా క్షేత్ర సహాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఉపాధిహామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు సంబంధించి ఎన్ఎం ఎం ఎస్ యాప్ ద్వారా మస్టర్ లలో అటెండెన్స్ వేయాల్సి ఉం దన్నారు.అదేవిధంగా పనులు జరిగిన వెంటనే బిల్లులను అప్లోడ్ చేయాల్సి ఉందని తద్వారా సకాలంలో వేతనాలు చెల్లింపులకు అవకాశం ఉం టుందని స్పష్టంచేశారు.ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీ నాథ్, సాంకేతిక సహాయకులు మరిశర్ల హరికృష్ణ, క్షేత్ర సహా యకులు తదితరులు మామిడి రాధ ఉన్నారు.

ఘనంగా క్రికెట్ టోర్నీ ముగింపు వేడుకలు

అనందపురం, ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:కీర్తిశేషులు పిన్నింటి అప్పలరాజు జ్ఞాపకార్థంగా ఎల్వి పాలెం యూత్ ఆధ్వర్యంలో గత 16 రోజులుగా నిర్వహించిన పిన్నింటి రాజు మెమోరియల్ టోర్నమెంట్ మంగళవారం బీపీవీ కల్లాలు క్రికెట్ గ్రౌండ్లో ముగింపు వేడుకలు జరిగాయి గత 16 రోజులుగా 64 జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్లో విన్నర్ గా పెందుర్తి మరిడిమాంబ వారియర్స్ 50 వేలు, రన్నర్స్ గా సంగివలస డెకత్ వాని పాలెం జట్టు 25 వేలు ప్రైజ్ మని, మేమొంటోలు అందజేశారుక్రీడలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ , మ్యాన్ ఆఫ్ ద సిరీస్, బెస్ట్ ప్లేయర్ అవార్డులను స్థానిక నాయకులు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లోడగలవానిపాలెం మాజి సర్పంచ్ లోడగల రమణ, బమ్మిడి సూర్యనారాయణ, బీపీ కల్లాలు సర్పంచ్ కోన పైడిరాజు శ్రీనివాసరావు, మండల జనసేన పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, మాజీ ఎంపీటీసీ లోడగల వెంకట్రావు, కంచి బోయిన శ్రీను కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఎల్వి పాలెం యూత్ క్రీడాకారులు పాల్గొన్నారు

శంఖారావం సభకు
భారీగా తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

దేవరాపల్లి, ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మాడుగుల మండలం ఘాట్ రోడ్ జంక్షన్ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన శంఖారావం సభకు దేవరాపల్లి మండల టిడిపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, శరభాన సూర్యనారాయణ, మాజీ జడ్పీటీసీ పోతల పాత్రునాయుడు, అనకాపల్లి పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు చల్లా నానాజీ, గొర్లి దేముళ్ళు, కడిమి నాగేశ్వరరావు, బండారు రామారావు, కిల్లి గోవింద, కర్రి నాయుడు, సోమిరెడ్డి గోవింద, బొడ్డు వెంకటరావు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ, టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అద్భుతం

దేవరాపల్లి, ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్): ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న వలంటీర్ల సేవలు అద్భుతమని గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ స్థానిక సర్పంచ్ దాడి జగన్ అన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సేవారత్నం, సేవా మిత్ర, వజ్ర అవార్డులు అందుకున్న వలంటీర్లను మంగళవారం ఘనంగా సత్కరించారు. మండలంలోని ఎం. అలమంట గ్రామ సచివాలయ పరిధిలో పనిచేస్తున్న వలంటీర్లను స్థానిక సచివాలయ ఆవరణలో సత్కరించి జ్ఞాపకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉంటే చాలు ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలను నేరుగా అందించేందుకు సచివాలయం- వాలంటీర్ వ్యవస్థను ముఖ్యమంత్రులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటున్న ఈ వ్యవస్థను వైయస్ఆర్సీపీ ప్రభుత్వం రానున్న రోజుల్లో మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోతల వెంకటరావు, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా సీఎం సహాయ నిధి

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఆపదలో అండగా ఉంటుందని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు అన్నారు. బొబ్బిలి నియోజకవర్గంలో పలు ఆరోగ్య సమస్యలుతో బాధప డుతున్న పలువురు బాధితులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను మంగ ళవారం ఆయన అందజేశారు. బొబ్బిలి నియోజకవర్గంలో 5 మంది లబ్ధిదారులకు గాను 10లక్షల10వేల రూపాయలు మంజూరు కాగా ఆ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంతో ఎందరో పేదలు ఉచిత వైద్యం పొందుతుంటే మరోవైపు సీఎం సహాయ నిధి ద్వారా అండగా నిలవడం దేశంలో ఎక్కడా లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో బొబ్బిలి నియోజకవర్గానికి సీఎం సహాయ నిధి ద్వారా 113 మందికి గాను 1కోటి 33,000 రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు,వైసీపీ నాయకులు బలగ సాయికృష్ణ,చప్ప శేఖర్, గొట్టాపు అప్పారావు, గొట్టాపు సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

భారీ ఎత్తున చేరికలు శుద్ధ అబద్ధం

బొబ్బిలి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: అలజంగి గ్రామానికి చెందిన 400 కుటుంబాలు వైఎస్సార్ సీపీ లో చేరిక శుద్ధ అబద్ధం అని బొబ్బిలి నియోజకవర్గం ఇన్చార్జి ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు మంగళవారం బొబ్బిలి దర్బార్ హాల్లో విలేకరులతో మాట్లా డుతూ వైసిపి నాయకులు ప్రతి ఇంటి కి వెళ్లి డబ్బులు పంపిణీ చేశారని చెప్పారు. అలాగే మాకు ఓట్లు వేయక పోయిన ఫర్వాలేదని మీటింగ్ కు రావాలని బలవం తం బొబ్బిలి తెప్పించుకున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం హ యాంలో మంజూరైన నిధులు తో అభివృద్ధి చేసుకోలేని అసమర్థ ఎమ్మెల్యే మీరు కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా తనపై ఆరోపణలు మానుకుని నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కోరారు. తనను రెచ్చగొట్టే విధంగా ఎమ్మెల్యే మాట్లాడితే ఆయ న కు నష్టం అని తెలిపారు. ఎవరి సత్తా ఎంతో మరో రెండు నెలల్లో పోలింగ్ బూ త్ లో ద్వారా తెలిసి పోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అలజంగి సర్పంచ్ రఏజఏటఇ బుజ్జి,జానీరెడ్డి ప్రసాద్, ఫైల్ వెంకట రమణ, ఎర్ర బాబు పాల్గొన్నారు.

మడ్డువలస బీఆర్ అంబేద్కర్ గురుకుల కాలేజీను సందర్శించిన ఎంపీపీ సురేష్ ముఖర్జీ

వంగర, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్: వంగర మండలంలోని మడ్డు వలస బీ అర్ అంబేద్కర్ గురుకుల మహిళ కళాశాల ను ఎంపీపీ ఉత్తరవల్లి .సురేష్ ముఖర్జీ విజిట్ చేసి సంద ర్శించారు. మంగళవారం నాడు ఆమహిళా జూనియర్ కాలేజీకి వెళ్ళిన ఆయన అక్కడ కాలేజీ పరిసరాలను పరిశుభ్రంగా ఉందా,పరిస్థితి పై స్వయంగా కాలేజీ లోపల విద్యార్థుల క్లాస్ రూంలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల కోసం చేసిన వంటకాలను తయారు తదితర వాటిపై క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు కాలేజీ ప్రిన్సిపాల్, తదితర స్టాఫ్ కు,అవసరమైన సూచనలు చేశారు. ఆయన వెంట మడ్డు వలస సర్పంచ్ ప్రతినిది బూరాడ .వెంకట్రావు ఉన్నారు.

సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయండి

బొబ్బిలి మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం

బొబ్బిలి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికులు 16 రోజుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు అమలు చేయకపోవడం అన్యాయమని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకరరావు కమిషనర్ కి మంగళ వారం వినతిపత్రం ఇచ్చారు. సమ్మె కాలానికి జీతం 1000 రూపాయలు బోనస్సు 21000/- జీవో యూనిఫారం,సబ్బులు చనిపోయిన వాళ్లకి నష్టపరిహారం చెల్లిం చాలన్నారు. అలాగే మున్సిపల్ కార్మికులు ఉంటున్న వీధి వెనుక పాత కంపోస్ట్ యార్డ్ మురికి నీరు క్లీనింగ్ ప్లాంటకు ఆ భూమిని తీసుకోవడం అన్యాయమని ఆ భూమి మున్సిపల్ కార్మికుల ఇళ్ల స్థలాలకు కేటాయించబడి ఉన్నదని అక్కడ ఎటువంటి పనులు ప్రారంభించిన అడ్డుకుంటామని తెలియజేశారు. యూనియన్ అధ్యక్షులు జి. గౌరీ నాయకులు బి. యుగందర్ కార్మికులు పాల్గొన్నారు.

మీడియా పై దాడి అమానుషం

: బేబీ నాయనా

బొబ్బిలి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన రాప్తాడు సిద్ధం సభలో కవరేజ్ కి వెళ్ళిన ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ కృష్ణ పై వైసిపి మూకలు దాడికి పాల్పడడం అత్యంత అమానుషం అని బొబ్బిలి నియోజకవర్గం ఇన్చార్జి ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి జర్నలిస్టుల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గాంధీ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల కు మద్దతు గా బేబీ నాయనా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం లో మీడియా పై దాడులు పెరిగిపోయాయని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పి.శంకరరావు, కోట అప్పన్న, ఆకుల దామోదర్, మువ్వల శ్రీనివాసరావు, ఎం.వెంటరమణ, ఆర్.శరత్, పువ్వుల,మాధవ, జర్నలిస్టుల తరపున కందుల వాసు, చుక్క జగన్, రఫీ, నాయుడు, బుజ్జి, రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

కరాటే విజేతలకు బహుమతులు ప్రదానం

చీపురుపల్లి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్: కరాటే పోటీల్లో గెలుపొం దిన విజేతల కు వైసీపీ జిల్లా కార్య దర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు బహుమతులు అందజే శారు. ఈ నెల 18న రాజాం సన్ స్కూల్ లో శివ సైన్యం కరాటే అకాడమీ అధ్వ ర్యంలో జరిగిన రెండవ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ 2024 లో చీపురుపల్లి కి చెందిన పాల్గొని పథకాలు సాధించారు. వారిలో కుమిటి విభాగంలో ఎల్. హితే ష్, బి. రామచైతన్య, పి. బాలఆదిత్య, వై. దిలీప్ మొదటి స్థానంలో గెలిచి బంగారు పతకాలు సాధించారు. కాటా, కుమిటి విభాగంలో పాల్గొని జశ్వంత్, ద్రోణ కుమార్ మూడవస్థానంలో నిలిచి కాంస్య పతకం సాదించారు. ఈ పతకాలు జిల్లా వైయసర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు చేతులమీ దుగా విజేతలకు అందజేశారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ శేఖర్ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా

ప్రజలకు మరింత మెరుగైన వైద్యం

: ఎంపిడిఓ రవికుమార్

బొబ్బిలి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ మేరకు మంగళవారం బొబ్బిలి మండలం కోమటిపల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత శిబిరాన్ని ఆయన సందర్శించారు.అక్కడ వైద్య పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన రోగులతో ఆయన మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికి ఏ విధమైన పరీక్షలు చేయాలన్న, మందులు ఇవ్వాలన్న అంత ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలియజేశారు.శిబిరం వద్దకు వచ్చే ప్రజలకు వైద్య సిబ్బంది అందించే సేవలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది రోగులకు క్షుణ్ణంగా ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇచ్చి వాళ్లను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని శిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎం.శీతారాంపురం గ్రామపంచాయతీలో

కొన్ని వీధుల్లోనే మురుగు తీత

వంగర, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: వంగర మండలంలోని ఎం.సీతారాం పురం గ్రామపంచాయతీలో మురుగు కాల్వల్లో మురుగు తొలగింపులో వివక్షత చూపుతున్నారని జనసేన నాయకుడు అల్లెన శ్రావణ్ ఆరోపించారు. కొన్ని వీధుల్లో కాల్వల్లో ఇటీవల మురుగు ను తొలగించిన సర్పంచు ప్రతినిధి ప్రధాన వీధిలో గలకాల్వలో పూడిక (మురుగు) తొలగించ లేదని ఆయన మండి పడ్డారు. దీంతో ఆ కాల్వ మురుగు నిండి పోయి దోమలు తో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం కాలువలు లో ఉన్న పూడికలను కొన్ని వీధుల్లోనే పూడికలు తొలగిస్తారా నని ఆయన ప్రశ్నించారు. గ్రామ సర్పంచ్ గా చలామణి అవుతున్న ఏ వ్యక్తి పక్షపాతి ధోరణితో కొన్ని వీధులలో కాలువలను పూడికలను తీయక పోవటానికి గల కారణాలు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.గ్రమంలోకాల్వల్లో మురుగు తొలగిస్తే అన్ని కాల్వల్లో ఉన్నటు వంటి పూడికను తొలగించాలే తప్ప ఇలా కొన్ని వీదులపై వివక్షత చూపటం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు. వెంటనే కాల్వలో మురుగు తొలగించిప్రజలకు ఇబ్బందు లు కలగ కుండా చూడాలని, కొన్ని వీధుల్లో గల పూడిక లను తొలగించి,కొన్ని వీధుల్లో గల కాల్వల ను పట్టించు కోకుండా కొంత మందిప్రజలను ఇబ్బందులకు గురిచేయడం పట్ల ఆయన సర్పంచ్ పై జనసేన నాయకుడు శ్రావణ్ కొంత మంది యువకులు మండిపడ్డారు. దీనిపై సంబంధిత అధికారిని సంప్రదిం చగా ఆయన స్పందించటం లేదు. ఇప్పటికైనా అధికారులు కల్పించుకొని అన్ని కాలువల్లో కూడా పూడికలు తొలగించే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

సూర్య 17వ విజయనగరం

బాడంగి మండల కేంద్రం

అభివృద్ధికి నారా లోకేష్ హామీ

బాడంగి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: బాడంగి లోని బిఎస్ఎన్ఎల్ టవర్ ఎదురుగాపిన్నవలస జంక్షన్ వద్ద ఈనెల 14వ తేదీన నిర్వహించిన శంఖారావం సభకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు బాడంగి మండల కేంద్రము లో ఉన్న సమస్యలు సుమారుగాపదిహేను కోట్ల ఏభై లక్షల నిధులను గ్రామ అభివృద్ధి నిమిత్తం మాజీ శాసనసభ్యులు తెంటు లక్ష్మీం నాయుడు బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బేబీ నాయున బాడం గి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవిబాబు ఆధ్వర్యంలో బాడంగి గ్రామ పంచాయతీ సర్పంచ్ కండి రమేష్ మరియు గ్రామ పంచాయతీ ఎంపీటీసీ సభ్యు లు దేవరాపల్లి శ్రీనివాస్ రావు తెలుగుదేశం పార్టీ నాయకులు గుణుపూరు స్వా మి నాయుడు గుణుపూరు శ్రీను వాస్ అంబటి తవిటి నాయుడు అంబటి గణప తి రావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి వినతి పత్రం అందించామని బాడంగి గ్రామ సర్పంచ్ కండి రమేష్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన తెలుగు దేశం ప్రభుత్వం రాగానే మీ గ్రామ పంచాయతీ కి నిధులు విడుదల చేస్తాను అని నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు కండి రమేష్ తెలిపారు.

వాలంటీర్లకు వందనంలో అవార్డ్స్

లక్కవరపుకోట ఫిబ్రవరి) ఎల్.కోట మండల వాలంటీర్లకు సేవారత్న, సేవా వజ్ర, సేవా మిత్ర పురస్కారాలు పొందిన వివిధ గ్రామాలకు చెందిన గ్రామవాలంటీర్స్ ను సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలోఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొని దుశ్శాలువా ప్రశంస పత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భ ముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు ప్రభుత్వానికీ, ప్రజలకు వార ధులని ప్రజలు చెంతకు సంక్షేమ పథకాలు చేరవేసే నిస్వార్థ సేవా సైనికులు గ్రామ వాలంటీర్లు.అని కొనియాడారు దేశమే గర్వించే విధంగా ఆంధ్రప్రదేశ్ వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారని తెలిపారు. సూర్యుడి కంటే ముందుగా వాలంటీర్లు, వృద్దులు, వికలాంగులు, వితంతువుల ఇళ్లకు వెళ్లి ఫించన్లు అందచేస్తున్నా రన్నారు. లంచం అనే మాట లేకుండా వారి ఇంటి వద్దకే వెళ్ళి వారి సమస్యను తీరుస్తున్నారన్నారు. సిఎం జగన్ లక్ష్యాలు, ఆశయాలకు అనుగుణంగా వాలం టీర్లు పనిచేస్తున్నారు అన్నారు. జగనన్న సైనికులుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వాలంటీర్లు నిలిచారని వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షు డు గుమ్మడి సత్యన్నారా యణ, జేసీఎస్ ఇంచార్జి యడ్ల కిషోర్, మండల యువజన అధ్యక్షుడు తూర్పాటి అప్పలరాజు, నరసంపేట బోకం అప్పారావు, గేదెల నరసింహనాయుడు, కల్లెపల్లి ముసలినాయుడు, ఎంపీటీసీ జగ్గన్నదొర, కొట్యాడ మహేష్, పురం సోంబాబు, రేగా నీలకంఠం, బొడ్డు గణపతి, మార్లపల్లి సన్నిబాబు, దాసుళ్లపాలెం ప్రసాద్, లచ్చంపేట భూమిరెడ్డి రామారావు, భీమాలి కొయ్యన కృష్ణ, మల్లివీడు పెదిరెడ్ల వెంకటేష్, కారుకొండ నరేష్, మల్లివీడు ఆదిరెడ్డి అర్జున్ మరియు సర్పంచ్‌ల, ఎంపీటీసీ లు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య 17వ పార్వతీపురం

జాతీయ స్థాయిలో

జాతి ఐక్యతకు కృషి చేస్తా

తూర్పు కాపు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు దూబ రాంబాబు

పాలకొండ, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు, జాతీయ స్థాయిలో తూర్పు కాపు జాతి ఐక్యతకు కృషి చేస్తానని నూతన జాతీయ ఉపాధ్య క్షులు దూబ రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా తూ ర్పుకాపు సంక్షేమ సంఘం కార్యాలయంలో, ఆలిండియా తూర్పుకాపు సంక్షేమ సం ఘం జాతీయ ఉపాధ్యక్షులుగా దూబ రాంబాబుకు పధవీ బాధ్యతలను ఆలిండి యా తూర్పుకాపు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు పిసిని చంద్ర మోహన్ అప్పగించారు. ఈ సందర్భంగా నూతంగా జాతీయ ఉపాధ్యక్షులుగా పధవీ బాధ్యత గాలు చేపట్టిన దూబ రాంబాబు మాట్లాడుతూ తూర్పుకాపు జాతి ఆత్మగౌరవాన్ని పెంపోందించెందుకు అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని, తూర్పుకాపు కులానికి రిజర్వేషన్లు సాధించుకోవాలంటే, ప్రధానంగా తూర్పుకాపుజాతికి రాజకీయ ప్రాధా న్యత అవసరమని అన్నారు. ఆ దిశగా తూర్పుకాపు కులాన్ని చ్కెతన్య పరిచే కార్య క్రమాలకు కార్యాచరణ సిద్ధం చేస్తామని అన్నారు, నాకు ఇచ్చిన పధవికి న్యాయం చేస్తానని, తూర్పుకాపు సంఘాన్ని రాజకీయాపార్టీలకు అతీతంగా ఎటువంటి త్యాగాలకైనా సిద్ధమై జాతి అభ్యుదయం కోశం పనిచేస్తానన్నారు, నాకు ఈ అవకాశం ఇచ్చిన సంఘం జాతీయ అధ్యక్షులుకు, రాష్ట్ర అధ్యక్షులుకు, రాష్ట్ర జేఏసీ చ్కెర్మన్ కు, తూర్పుకాపు జాతి పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాలకొండ ప్రాంతానికి దూబ రాంబాబు తూర్పు కాపు సంఘం జాతీయ ఉపాధ్యక్షులుగా నియమితుల్కెనందుకు కాపులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద స్థాయిలో పాలకొండ ప్రాంత వాసికి అప్పగించటంతోపాటు.. ఐక్యతగా జాతి ఉన్నతికి కృషి చేయాలని ఈ ప్రాంత కాపు పెద్దలు ఆశిస్తున్నారు.

పరిశ్రమలు స్థాపన, స్వయం ఉపాధి

పొందాలనుకునే వారిని ప్రోత్సహించాలి

పార్వతీపురం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: పరిశ్రమలు స్థాపన, స్వయం ఉపాధి పొందాలనుకునే వారిని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ పరిశ్ర మల శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతులు ప్రోత్సహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పరిశ్రమలు స్థాపన కొరకు వచ్చిన ధరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. శాఖలవారీగా పరిశ్రమలు మరియు వ్యవసాయ అనుబంధ రంగాలలో యూనిట్ల స్థాపనకు వచ్చిన ధరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. గత సమా వేశంలో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన చర్యలను సమీక్షించారు. సింగిల్ డెస్క్ విధానంలో వచ్చిన 26 ధరఖాస్తులలో 19 మంజూరు చేయడం జరిగిందని, మిగి లిన 7 ధరఖాస్తులను కూడా గడువులోపల వెంటనే పరిష్కరించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి. కరుణాకర్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎం.డి. గయాజుద్దీన్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని పదేళ్లు వెనక్కి నెట్టిన సీఎం జగన్

- ప్రచార ఆర్భాటం తప్ప ప్రగతి శూన్యం
- సిద్ధం అంటూ అశుద్ధ మాటల జాలం
- టిడిపి ఇన్చార్జ్ బోనెల విజయచంద్ర

పార్వతీపురం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అన్ని రంగాలలో వెనుకబాటు తనానికి గురిచేసారని, రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా చేయడం తప్ప ఏ వర్గానికి ఒరిగిందేమీ లేదని కేవలం ప్రచార ఆర్భాటాలుగా తన సొంత పత్రికకు మీడియాకు కోట్ల రూపాయల లో ప్రజాధనాన్ని మొట్ట చెప్పి రికార్డు సృష్టించారని పార్వతీపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బోనాల విజయ్ చంద్ర ఆరోపించారు. మంగళవారం ఉదయం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పదేళ్ల వెనుకబా టుతనానికి గురి చేశారని బడుగు బలహీన మైనారిటీ ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఎవర్ని విడిచిపెట్టలేదని అన్ని వర్గాలను మోసం చేసి మోసపూరిత ప్రభుత్వంగా వేరు గడిచారని ఆక్షేపించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఇతరత్న కార్యక్రమాలకు దారిమల నుంచి ఆయా వర్గాలను మోసం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని ఐదేళ్ల పాలనలో విద్యుత్ చార్జీలు తొమ్మిది సార్లు బస్ ఛార్జీలు మూడుసార్లు నిత్యావసంతదారులు ఆకాశాన్ని సామాన్య ప్రజలు నడ్డి విరగదీసారని అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా పది రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో వేసి వెనుక మార్గంగా వంద రూపాయలు గుంజుకోవడం సీఎం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందని రాష్ట్రంలో జగన్ అండ్ కో ఇసుక ల్యాండ్ మైన్ వైన్ తదితర అక్రమ వ్యాపారాలలో ఆరితేరి ప్రజాధనాన్ని లూటీ చేశారని అలాగే నిరంకుశ పాలనకు రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పూనుకున్నారు తప్ప రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమానికి చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికలవేళ సిద్ధం అంటూ అశు ద్ధ పదజాలాన్ని పేదలపై మరో మారు బలవంతంగా ప్రయోగించేందుకు కుటిల యతనాలు చేస్తున్నారని అయితే ఈసారి మాత్రం రాష్ట్ర ప్రజలు అమాయ కంగా నమ్మే పరిస్థితి లేదని ఓటు ద్వారా రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ రెడ్డి నిరం కుశ పాలనకు బుద్ధి చెప్తారని జోషియం చెప్పారు రాష్ట్ర ప్రగతికి సూపర్ సిక్స్ పథ కాల అమలకు ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా ఆలోచనతో చం ద్రబాబు నాయుడుకి రాను ఎన్నికల్లో మద్దతు పలికి అధికారంలోకి తెలుగుదేశం పార్టీని తీసుకురావాలని పిలుపునిచ్చారు. టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి రాజధాని నిర్మాణం పోలవరం ప్రాజెక్టు పూర్తి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ భోగాపురం ఎయిర్పో ర్ట్ దళితర కీలక అంశాల నిర్మాణాలు పూర్తి కావడంతో పాటు పరిశ్రమలు రాష్ట్రం లోకి వచ్చి నిరుద్యోగ సమస్య సూపర్ సిక్స్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి సంవత్సరములు దాదాపుగా లక్ష రూపాయలు పైబడి ఆర్థిక ప్రోత్సాహం అందు తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మజ్జి వెంకటేష్ గొట్టాపు వెంకట్ నాయుడు బార్నాల సీతారాం పోల సత్యనారాయణ సీతానగరం మండల పార్టీ అధ్యక్షుడు వంగల దాయనాయుడు పార్వతీపురం మండల పార్టీ అధ్యక్షులు బోను చంటి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణమస్తు నిధులు విడుదల



పార్వతీపురం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: కళ్యాణమస్తు,షాదీతోఫా నిధులను జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ విడుదల చేసారు. మంగళవారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంనుండి నిర్వహిం చిన కళ్యాణమస్తు, షాదీతోఫా అయిదవ విడత నిధులు విడుదల కార్యక్రమానికి జిల్లా కలెక్టరు కార్యాలయం నుండి జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, లబ్దిదారులు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి 172 మంది నూతన వధూవరులకు మంజూరైన కోటి పన్నెండు లక్షల తొంబది వేల రూపాయలు చెక్కుకు లబ్దిదారులకు అందజేసారు. జిల్లాలో బి.సి. కార్పొరేషను నుండి 124 జంటలకు అరవైరెండు లక్షలరూపాయలు, కులాంతర వివాహ చేసుకున్న 4 జంట లకు మూడు లక్షల రూపాయలు, ఎస్.సి. కార్పొరేషను నుండి 16 జంటలకు పదహారు లక్షల రూపాయలు, కులాంతర వివాహం చేసుకున్న 8 జంటలకు తొమ్మిది లక్షల అరవై వేలరూపాయలు, ఎస్.టి. కార్పొరేషను ద్వారా 13 జంటలకు పదమూడు లక్షల రూపాయలు, కులాంతర వివాహం చేసుకున్న 4 జంటలకు నాలుగు లక్షల ఎనబైవేల రూపాయలు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ద్వారా 3 దివ్యాంగులైన జంటలకు నాలుగు లక్షల యాబది వేల రూపాయ లు చొప్పున 172 జంటలకు 1,12,90,000రూపాయలు నిధులను ముఖ్యమం త్రి బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు జమజేసారు. కళ్యాణమ స్తు కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం తమకు ఎంతో అండగా ఉంటుందని, వధువు తల్లిదండ్రులకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటును ఇస్తుందని కార్యక్రమానికి హాజరైన వధూవరులైన లబ్దిదారులు వ్యక్తం చేసారు.

30 సెంట్లు భూమి ప్రస్తుత పరిస్థితులు

పాలకొండ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్: పట్టణంలోని డిగ్రీ కాలేజ్ వెనుక ఆసుపత్రి రోడ్డు సర్వేనెంబర్ 20 (1)(2)లో 30 సెంట్లు భూమి ప్రస్తుత పరిస్థితులు, దాని స్వభావము, రెవెన్యూ అధికారి యంత్రాంగం బహిరంగ ప్రకట న చేసి ప్రజలకి తెలియజేయాలని సిపిఎం పార్టీ పాలకొండ కమిటీ డిమాండ్ చేస్తుంది. సిపిఎం నేత దావాల రమణారావు ఆయనతోపాటు కాద రాము విలేకరు లతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎటువం టి ఇల్లుల నిర్మాణం లేనప్పుడు మద్ది ల చిట్టి అప్పుడు వ్యవసాయ సాగు భూమి కింద పట్టా ఇచ్చారని, ఆర్డీవో గారు కూడా ఇటీవల కాలం లో స్థలాన్ని పరిశీలించినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని, ప్రభుత్వ భూములు కబ్జా లకు గురవుతున్నాయా అని, ప్రజల్లో గందరగోళం నెల కొంటుందని, రెవెన్యూ అధికార యంత్రాంగం వారం దిన ముల్లోగా భూమి స్వభా వాన్ని బహిరంగంగా ప్రజలకి తెలియజేయాలని, లేకుంటే ప్రత్యక్ష చరణ చేపడ తామని మీడియా ద్వారా రెవెన్యూ అధికార యంత్రంగానికి

స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు దశ దిశలా విస్తరింపచేయండి

నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో వక్తలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు యావత్ జిల్లాలో విస్తరింప చేసేలా ప్రణాళికతో అడుగులు వేయాలని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం పూర్ణా మార్కెట్ ఫ్రూట్ మార్కెట్ కు ఆనుకొని ఉన్న జీవీఎంసీ గణేష్ పాఠశాల ఆవరణలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా నూతన కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జీవీఎంసీ అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు,జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి ఎల్.చంద్రకళ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం లు హాజరయ్యారు,వై.శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని,జ్యోతి ప్రజ్వలనతో నిర్వహణా పనులను ప్రారంభించారు. అనంతరం వై.శ్రీనివాస రావు,ఎల్.చంద్ర కళ లు మాట్లాడుతూ విద్యార్థులు అకుంఠిత దీక్షక్రమశిక్షణకు మారుపేరైన స్కౌట్స్ అండ్ గైడ్స్ లో తర్ఫీదు పొందడం వల్ల ఉన్నత శిఖరాలు అధిరోహించగలుగుతారని అన్నారు,ప్రైవేటు,కార్పొరేటు,అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ శిక్షణ అందించేలా చర్యలు చేపడతామని అన్నారు,అలాగే ఈ నూతన కార్యాలయంలో మరిన్ని నూతన మౌలిక సదుపాయాలు కల్పనకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ ప్రైవేటు,కార్పొరేటు స్కూళ్లు లో ఈ

స్కౌట్స్ అండ్ గైడ్స్ తర్ఫీదు కలిగి ఉంటే తప్ప రెన్యువల్స్ కు అవకాశం లేనట్లుగా జిల్లా అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీచేస్తే అధిక సంఖ్యలో విద్యార్థులు ఈ శిక్షణ పొందే అవకాశం ఉందని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎన్.ప్రకాశరావు,జిల్లా కార్యదర్శి దాసరి వేణుగోపాల్,జిల్లా కమిషనర్ అడల్ట్ రిసోర్స్ ఎస్వీ.రమణ,జిల్లా కమిషనర్ రోవర్స్ సి.హెచ్.దేశాయ్,జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ ఎం.హరీష్ కుమార్,ప్రతినిధులు త్రినాధరావు,పి.కిషన్ కుమార్,లక్ష్మణ స్వామి,జి.వై.నాయుడు,దయానిధి, ముత్యాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ ఉద్యోగి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన నగర మేయర్

విశాఖపట్నం ఫిబ్రవరి 20: నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దేందుకు, విద్యార్థులలో మంచి ప్రవర్తన, నడవడిక, పెద్దలపై విధేయత కలిగి ఉండేందుకు మంచి పుస్తకాలు, రచనలు అవసరమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు.మంగళవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో జీవీఎంసీ బాల్యం విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి మోహన్ కుమార్ ఆవుపాటి రచించిన "ఎన్సురింగ్ ఎక్సెన్స్ ఇన్ ఎర్లీ ఎడ్యుకేషన్" అనే పుస్తకాన్ని ఆమె చేతుల మీదగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విద్యార్థులలో విద్యతోపాటు మంచి నడవడిక కలిగి ఉండే రచనలు, పుస్తకాలు అవసరమని అన్నారు. జీవీఎంసీ బాల్యం విభాగంలో ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేయుచున్న మోహన్ కుమార్ ఆవుపాటి తమ పరిశోధన అధ్యయనంలో భాగంగా రచించిన "ఎన్సురింగ్ ఎక్సెన్స్ ఇన్ ఎర్లీ ఎడ్యుకేషన్" అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగిందని, ఈ పుస్తకం ఇంటర్నేషనల్ స్టాండర్డ్ బుక్ నెంబర్ (%×ూదీచీ%) పొంది, తద్వారా "పెన్స్ అఫ్ హానర్" అవార్డు పొందడం జరిగిందని ఆమె తెలిపారు. ఇటువంటి మంచి రచనలు విద్యార్థులకు ఉపయోగపడేలా మరిన్ని రచనలు రచించి అందించాలన్నారు. ఇటువంటి మంచి పుస్తకాన్ని రచించిన మోహన్ కుమార్ ను మేయర్ అభినందిస్తూ జ్ఞాపికను అందించారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల మంజూరు ప్రక్రియ వేగవంతం

కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున సమావేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, అనువైన ప్రాంతాల్లో ఇప్పటికే పరిశీలించిన స్థలాల్లో అన్ని రకాల సాంకేతిక ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. జర్నలిస్టుల హౌసింగ్ స్కీంపై జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, హౌసింగ్ కమిటీ కన్వీనర్, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వి. మణిరామ్, కమిటీ సభ్యులు, ఆయా మండలాల తహశీల్దార్లతో మంగళవారం సాయంత్రం వీఎంఆర్డీఏ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఇళ్ల స్థలాల మంజూరు, ఇతర అంశాలపై చర్చించారు. ఈ క్రమంలో కమిటీ సభ్యులు పలు అంశాలపై సూచనలు అందజేశారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి అర్హులందరికీ వీలైనంత త్వరగా స్థలాలు కేటాయించాలని కోరారుసమావేశంలో భాగంగా స్థలాల ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాలపై జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. జీవోలో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు తహశీల్దార్లకు మరొక సారి స్పష్టమైన నిర్దేశాలు జారీ చేయాలని, ప్రభుత్వ భూమి ఉన్న చోట తుది చర్యలకు ప్రపోజల్స్ పంపించాలని జాయింట్ కలెక్టర్ కు సూచించారు.సమావేశంలో అధికారులతో పాటు కమిటీ సభ్యులు కె. రాఘవేంద్ర రెడ్డి, బి. రవికాంత్, పి.ఎ. రావు పాల్గొనగా వర్చ్యువల్ విధానంలో ఆయా మండలాల తహశీల్దార్లు భాగస్వామ్యమయ్యారు.

శ్రీ నీలమాంబేశ్వరి ఆశీస్సులు విశాఖ ప్రజలపై ఉండాలి

పరస మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: దశాబ్దాల చరిత్ర కలిగిన పురాతనమైన దక్షిణ నియోజకవర్గం 34వార్డ్ వెలిసిన శ్రీ నీలమాంబేశ్వరి అమ్మవారి ఆశీస్సులు విశాఖ ప్రజలందరిపై ఉండాలని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఆలయ పరస మహోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే వాసుపల్లి కి ఘన స్వాగతం పలికి నీలమాంబేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. అలాగే సాయంత్రం పరస కార్యక్రమం కూడా ఎంతో వైభవంగా నిర్వహిస్తారని, ఆలయ సర్వాంగ సుందరంగా అలంకరించారని కొనియాడారు. ముందుగా 34 వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి, వైసిపి

నాయకులు లింగం శ్రీను, లండా రమణ, దూడ అప్పారావు, అనిల్ లతో కలిసి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చందర్రావు, సభ్యులు అనిల్ కుమార్ అప్పారావు, చలపతి 34 వార్డ్ వైసీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాలెంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్: అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము (ఎయిడ్స్ లెప్రసీ), అనకాపల్లి జిల్లా " కళాజాత బృందాల ద్వారా హెచ్.ఐ.వి, / ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు "ఆంధ్రప్రదేశ్ ,రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సంస్థ, తాడేపల్లి , గుంటూరు వారి ACCEPT CSC ఆధ్వర్యంలో ఆదేశానుసారము జిల్లాలో ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణా విభాగము ద్వారా కళాజాత బృందాలతో వీధి నాటకముల ద్వారా ప్రదర్శనలు చేయుటకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణా విభాగము వారి ఆదేశాల మేరుకు ఫిబ్రవరి 16వ తేదీ నుండి విశాఖపట్నం జిల్లాలో రెండు కళాజాత బృందాలతో హెచ్.ఐ.వి / ఎయిడ్స్ పై , రక్తదానం, సుఖ వ్యాధుల పై , హెచ్.ఐ.వి సోకిన తల్లి నుండి బిడ్డకు సంక్రమణ %ఉ% సంరక్షణ , హెచ్.ఐ.వి / ఎయిడ్స్ చట్టం 2017, ART మందులు ,1097 toll free ఈ విషయాలపై వీధి నాటకముల ద్వారా ప్రజలకు అందరిలో అవగాహన కారక్రమములు జిల్లాలో నిర్దేశించిన ప్రాంతాలలో / గ్రామాలలో ప్రదర్శించడం జరుగుతుంది. కార్యక్రమములభాగంగరోజు అనగా తేదీ 20-02-2024 న నాతవరం మండలం మర్రిపాలెం విలేజ్ లో ఆధ్వర్యంలో కళాజాత బృందం వారిచే వీధి నాటకం ప్రదర్శన ద్వారా హైచ్.ఐ.వి / ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, రక్తదానం పై అవగాహనా, సుఖ వ్యాధులు మరియు చికిత్స గురించి, కండోమ్ యొక్క ఉపయోగము, %×జుజ% కౌన్సిలింగ్ కేంద్రాల గురించి, క్షయ వ్యాధి గూర్చి, హెచ్.ఐ.వి / ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులు పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా సమాజంలో ఏవిధంగా జీవించాలి క్లుప్తంగా వివరించడం జరిగింది . ఈ కార్యక్రమములో ముఖ్య అతిదులుగా.పాల్గొన్నా .సబ్ సెంటర్ స్టాఫ్ ఎమ్. ఎల్. హెచ్ పి. సూర్య కళ గారు ఆశ వర్కర్స్. %ూజజజ్రూ జూజ ్రాతీశీయవష్ మ్ఖిఖుస్త్రవతీ +శీజఅఅ ్రాప్అ%. యాక్సెప్ట్ కో డబ్ల్యూ డి.నాయుడుగారు. జి.పద్మావతిగారు. ఆధ్వర్యంలో జరిగింది.

ఘనంగా బల్లిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం

సమన్వయంతో ఆలయ ప్రతిష్ట పెంచండి...

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:జీవీఎంసీ 33 వ వార్డు అల్లిపురం ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన బల్లిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం మంగళవారం ఘనంగా జరిగింది. ముందుగా ఆలయ చైర్మన్ బొడ్డేటి కిషోర్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. కోలాటం, మేళ తాళాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్, సభ్యులు పాల్తేటి ఊర్వశి, తాడ్డి అనురాధ, కొణతాల కృష్ణవేణి, గంగుల మానస, కొల్లి సత్యవతి వెలిశెట్టి లక్ష్మి లతో ఆలయ కార్యనిర్వహణ అధికారినణి రమాబాయి ఎమ్మెల్యే వాసుపల్లి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ అల్లిపురంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టను మరింత పెంచే విధంగా అభివృద్ధి కోసం సమన్వయంతో పని చేయాలని సూచించారు. ట్రస్ట్ చైర్మన్ బొడ్డేటి కిషోర్ మాట్లాడుతూ కష్టపడిన వారిని గుర్తించి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఇచ్చిన బాధ్యతను తామంతా కలిసి ఆలయ అభివృద్ధికి తోడ్పడతామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు, మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ %ఉ% జిల్లా సీనియర్ నాయకులు, ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తదితరులు పాల్గొన్నారు.

ఎరుకుమాంబ ఆలయంలో ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు

. విశాఖపట్నం ఫిబ్రవరి 20. దొండపర్తి లోని శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానంలో భీష్మఏకాదశి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం తెల్లవారుజాము నుండి శ్రీ అమ్మవారికి విశేష అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మవారిని పూలతో నేత్రపర్వంగా అలంకరించారు.భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శించుకుని విశేష పూజల్లో పాల్గొన్నారు. భీష్మ ఏకాదశి సందర్భంగా దొండపర్తి ప్రాంతం భక్తులతో కోలాహలంగా కనిపించింది. కార్పొరేటర్లు లీలావతి, గొలగాని వీరారావు,దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ నీలాపు సర్వేశ్వర రెడ్డి,ధర్మకర్తలు మరియు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీవీ రమాబాయి,దాతలు, అర్చకులు శ్రీనివాసరావు శ్రీ అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన, భక్తి గీతాలాపన,భజన కార్యక్రమాలు అలరించాయి.మంగళవారం ఉదయం 6 నుండి బుధవారం ఉదయం 6 గంటల వరకూ ఏకాహం కార్యక్రమం నిర్వహించారు.

ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన వైసీపీ గెలుపు ఆపలేరు

దక్షిణ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:దక్షిణ నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు సేవ చేయడమే నా అజెండా అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. 27, 41, 42 వార్డులకు సంబంధించి ప్రతి మంగళవారం నిర్వహించే ప్రజా దర్బార్ దొండపర్తి పరదేశమ్మ గుడి వద్ద జరిగింది. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై ప్రజల నుండి వివిధ ఫిర్యాదులు స్వీకరించారు. దక్షిణంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులు వైసీపీ ప్రభుత్వంలోనే జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిజాయితీ నిబద్ధతో కూడిన సుపరిపాలనను కులం మతం పార్టీలు చూడకుండా అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజా దర్బార్ లో వచ్చే సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హులందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు, మండల

ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ %ఉ% జిల్లా సీనియర్ నాయకులు, ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తదితరులు పాల్గొన్నారు

పాఠశాలలో డిజిటల్ క్లాసులపై అవగాహన

భీమునిపట్నం,ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ :స్థానిక పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఈరోజు జరిగిన పాఠశాల సముదాయ సమావేశానికి ముఖ్య అతిథిగా భీమునిపట్నం డైట్ ప్రిన్సిపల్ ఎల్. సుధాకర్ హాజరయ్యారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థులకు డిజిటల్ విద్యను సక్రమంగా తెలియజేయాలని తెలిపారు.ట్యాబులు, స్మార్ట్ టీవీ డిజిటల్ బోర్డుల ద్వారా విద్యను విద్యార్థులకు క్లుప్తంగా అందించాలని తెలియజేశారు. మండల విద్యా శాఖదికారినిలు ఎం.శివరాణి,ఎ.జయప్రద మాట్లాడుతూ... ఉపా ధ్యాయులు పాఠ్య ప్రణాళికలు డైరీ విద్యార్థుల వర్క్ పుస్తకాన్ని క్రమం తప్పకుండా సరిదిద్దాలని సూచించారు. మండలంలో ప్రభుత్వ పథకాలను విద్యార్థులకు అందేలా చూడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు సిఏ సోమయాజులు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సింహాచలం ఉపాధ్యాయులకు రెడ్డిపల్లి అప్పలరాజు, సిఆర్పిలు అడపా వంశీధర్,శివ దయాలు అర్బన్,రూరల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి కాలం చెల్లింది

దక్షిణంలో విఫలమైన లోకేష్ శంఖారావం -ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:దక్షిణంలో వైసిపి నుండి ఇక్కడ నిలిచేది.. గెలిచేది ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ అని ఆయన టిడిపికి సవాల్ విసిరారు. మంగళవారం 29, 30, 31, 35 నుండి 39 వార్డుల వరకు లక్ష్మీ టాకీస్ బస్ స్టాప్ వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ లో స్థానిక ప్రజలు, నుండి వారి సమస్యలను నేరుగా విని ఫోను ద్వారా అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక దక్షిణంలో అభివృద్ధిలో తేడా కనిపించిందన్నారు. పెండింగ్లో ఉన్న సమస్యలతో పాటు, దీర్ఘకాలిక సమస్యలకు కూడా జగనన్న హయంలోశాశ్వత పరిష్కారం మార్గం చూపారన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడిపి లకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ప్రజా దర్బార్ లో సమస్యలతో పాటు, దేనికి కాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు, మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ %ఉ% జిల్లా సీనియర్ నాయకులు, ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ ఓటు దేనికి వేశారో స్లిప్ వస్తుంది

బిఎల్ ఓ అవగాహన సదస్సులో తాసిల్దార్ టి.గోవింద్

భీమునిపట్నం, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ : ఈ. వి. ఎమ్. ద్వారా ఓటర్ ఓటు వేసిన తరువాత ఏ గుర్తుకు వేశారో స్లిప్ వస్తుందని భీమిలి తహసీల్దార్ తాడి గోవింద్ తెలిపారు. మంగళవారం తహసీల్దార్ వారి కార్యాలయం ఆవరణలో 20 భీమిలి నియోజకవర్గం బూతు స్థాయి అధికారుల అవగాహన సంచి నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గోవింద్ మాట్లాడుతూ ఫారం 6, 7,8 పై అవగాహన ఇచ్చారు. బి. ఎల్. ఓ. లు ఎలక్షన్ టైం లో పోలింగ్ బూతు బైట ఉండాలని తెలిపారు. ఛాలెంజ్ ఓటు అప్పుడు పోలింగ్ ఆఫీసర్ పిలిస్తే వెళ్లి నిజమైన ఓటర్ ను గుర్తించి ఆఫీసర్ కు తెలపాలి. 40% వికలాంగుల కు, 80% దాటినా వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉందని తెలిపారు. బి. ఎల్. ఓ. లు ముందుగా వికలాంగులను, వృద్ధులను గుర్తించి పోస్టల్ బ్యాలెట్ గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమం లో జీవీఎంసీ జోన్-, ఏ. సి. పి. డి. శ్రీను వాస్, ఎ. ఎస్. ఓ. శేషాద్రి, ఎలక్షన్ డి. టి. భాస్కరరావు, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చం నాయుడు దృష్టిలో గిరిజన ప్రాంత సమస్యలు

పాడేరు,ఫిబ్రవరి 20,మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు. అచ్చ%శీ% నాయుడు ని ఉమ్మడి జిల్లా తెదేపా అధికార ప్రతినిధి కొట్ట గుళ్లి. సుబ్బారావు మర్యాదపూర్వకంగా టెక్కలిలో నియోజకవర్గంలో కలవడం జరిగింది. భవిష్యత్తులో గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల్లో ఏ రకంగా ఇబ్బంది పడుతున్నారొ వివరించారు , అలాగే భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో గిరిజన యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని,విన్నవించుకున్నారు, దీనిపై అధ్యక్షులు స్పందిస్తూ ప్రాంతంలో అత్యాధునికమైన ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేస్తామని,మన ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరిజనులకు సంక్షేమ పథకాలు ఏవైతే ఉన్నాయో మేనిఫెస్టో రూపంలో హామీ ఇచ్చారు. సుబ్బారావు తో పాటు మాజీ ఎం పి పి వర్తనా.పిన్నయ్య దొర, ఆర్ కె,లోడగలా. కృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అందరినీ ఆలోచింపజేసే సుందరం మాస్టర్

అందరినీ ఆలోచింపజేసే సుందరం మాస్టర్- 23 న విడుదల- హీరో హర్ష

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్:వైవా హర్ష, దివ్య శ్రీపాద జంటగా నటించిన సుందరం మాస్టర్ సినిమా ఈనెల 23 న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. సినిమా ప్రమో షన్ లో భాగంగా చిత్ర హీరో హర్ష మంగళ వారం నగరంలో గల ఒక హోటల్ లో మీడియా తో మాట్లాడుతూ, సుందరం మాస్టర్ అందరినీ కడుపుబ్బా నవ్విస్తాడు అని పేర్కొన్నారు. చిత్ర టీజర్ కి, ట్రెయిలర్ కి విశేష స్పందన వచ్చింది అన్నారు.తాను పదేళ్ల క్రితం వై వా షార్ట్ ఫిల్మ్ తో పరిచయం అయ్యాను అని గుర్తు చేశారు. కలలు కంటే ఎవరైనా వెండి తెర పై మెరుస్తారు అన్నారు. హీరో రవి తేజ ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఎదిగిన హీరో అని కొనియాడారు. ఆయన నిర్మాత గా తీసిన సినిమా ద్వారా హీరో గా పని చేయడం ఆనందంగా ఉందన్నారు. తన స్నేహి తుడు, హీరో సాయి ధరమ్ తేజ చేతుల మీదుగా చిత్ర టీజర్, మెగా స్టార్ చిరం జీవి చేతుల మీదుగా ట్రెయిలర్ విడుదల కావడం సంతోషంగా వుంది అన్నారు. గోల్డెన్ మీడియా అధినేతలది గాజువాక అని తెలిపారు. ఈ చిత్రంపాడేరు, పరిసర ప్రాంతాల్లో షూటింగ్ చేసాము. తానుచైతన్య కాలేజిలో చదువుకున్నాను అని గుర్తు చేశారు.బ్యాచ్‌జి1930 2023 అనడం వెనుక బలమైన కారణం వుంటుంది అది సినిమా చూస్తేనే తెలుస్తుంది అన్నారు. ఇందులో గిరిజనులు ఇంగ్లీష్ బాగా మాట్లాడుతారు. ఈ చిత్రంఅందరినీ ఆలోచింప చేస్తుంది. దర్శకుడు



మొత్తం 1100 మందినీ ఆడిషన్స్ చేసి 47 మంది నటులను ఎంపిక చేశారు. ఈ సినిమా తరువాత తాను ఐదు సినిమా లలో హీరో పాత్రలు చేస్తానని కథలు అన్ని సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ చిత్రం ఈనెల 23 న ప్రపంచ వ్యాప్తంగా వెయ్యి స్క్రీన్ల లో విడుదల కాబోతుంది. డైరెక్టర్ కళ్యాణ్ సంతోష్ చిత్రాన్ని చక్కగా తెర కెక్కించారు అన్నారు. హీరో రవితేజ కొత్త వాళ్ళని ప్రోత్సహించడం గర్వకారణంగా వుందని అన్నారు. ఈ సినిమా కథ విన్నప్పుడు హిట్ గ్యారంటీ అని నమ్మకం కలిగింది అన్నారు. టీజర్ కి మించి సినిమా వుంటుంది అన్నారు. ఈ సినిమాఫీల్ గుడ్ మూవీ అన్నారు. ఆర్ట్ డైరెక్టర్ చంద్ర మౌళి గతంలో ఉగ్రం, డి జే టిల్లు వంటి సినిమాలకు పని చేశారు అని గుర్తు చేశారు.ఈ చిత్రానికి నిర్మాతలు సుధీర్, నాయక్ అన్నారు. ఆర్.టి.టీమ్ వర్క్స్, గోల్డెన్ మీడియా బ్యానర్స్‌పై రూపొందుతోన్నఈ చిత్రంలో హీరోయిన్ గా దివ్య శ్రీపాద జంటగా కనిపించనున్నారు. కళ్యాణ్ సంతోష్ దర్శకత్వంలో రవితేజ, సుధీర్ కుమార్ కుర్రు నిర్మాతలుగా ఈ చిత్రం తీశారు అన్నారు.ఆర్.టి.టీమ్ వర్క్స్, గోల్డెన్ మీడియా బ్యానర్స్‌పై రూపొందుతోన్న ఎంటర్ టైనర్ 'సుందరం మాస్టార్' అన్నారు శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తోన్న ఈ మూవీకి దీపక్ ఎరెగడ సినిమాటోగ్రఫీ అందించారు అని ఆయన వివరించారు

ప్రజలు సురక్షంగా ఉండడమే సి.ఎం.జగన్ లక్ష్యం

పద్మనాభం,ఫిబ్రవరి20,మేజర్ న్యూస్: రాష్ట్రంలో పేద ప్రజలు ఆరోగ్యంగాను, సురక్షంగాను ఉండడమే సి.ఎం.జగన్ ముఖ్య లక్ష్యమని పద్మనాభం మండల ఎంపీపీ కె.రాంబాబు అన్నారు. మంగళవారం పద్మనాభం గ్రామంలో గ్రామ సర్పంచ్ తాలాడ పాప ఆధ్వర్యంలో నిర్వహించిన రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజలు నుండి విశేష స్పందన లభించింది. ఈ శిభిరాన్ని ఎంపీపీ సందర్శించి వైద్యుల సేవలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం, విద్యకు ఎంత ఖర్చు అయినా రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడదని ఆయన అన్నారు.అనంత